**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:309 | బుధవారం,జూన్ 11, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00






### ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

# మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు

## కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ



» కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
» పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జూన్10:
తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. 2లో..



## కేసీఆర్ విచారణలో కీలక మార్పులు!

హైదరాబాద్:
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఓపెన్ కోర్ట్ కాకుండా ఇన్ కెమెరా విచారణ చేసే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ ఇన్ కెమెరా విచారణ? చేపట్టనుంది. దీంతో బహిరంగ విచారణకు కేసీఆర్ హాజరు కాకుండా ఇన్ కెమెరా ముందే కమిషన్ విచారణలో కేసీఆర్ పాల్గొననున్నారు.కమిషన్ అడిగే ప్రశ్నలకు ఇన్ కెమెరా సమాధానం చెప్పనున్నారు. ఇప్పటి వరకు కమిషన్ ముందు పాల్గొన్న వారిని ఓపెన్ కోర్టులోనే కమిషన్ విచారించింది. కేసీఆర్‌ను మాత్రం మాజీ సీఎం హోదాలో ఇన్ కెమెరా విచారణకు హాజరయ్యే అవకాశం కల్పించింది. నేడు కమిషన్ ముందు 115 సాక్షిగా కమిషన్ ముందు కేసీఆర్ హాజరు కానున్నారు.

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన

» అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
» ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
» 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
» కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి



2లో..

విజయవాడ,జూన్10:
మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ..

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్వి మెరుపు ధర్నా

2లో..

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..

## గంజాయి బ్యాచ్‌కి అడ్డుకట్ట వేయాలి



గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్టు వేయాలని, ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు.



అమరావతి: గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. వంద శాతం మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి.. ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని తెలిపారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసుశాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో.. గంజాయి మత్తులోనో... పేజి 2లో

# సంపాదకీయం

## నివురుగప్పిన నిప్పు



తుపాను ముందర ప్రశాంతత అంటే ఇదేనేమో! కొద్దివారాలుగా మణిపూర్ కొంత ప్రశాంతంగా ఉందని భ్రమిస్తున్నంత సేపు పట్టలేదు... ఆ రాష్ట్రం మరోసారి భగ్గుమంది. గత రెండేళ్ళుగా జాతి ఘర్షణల మధ్య చిక్కుకొని విలవిలలాడుతున్న ఈశాన్య రాష్ట్రం మళ్ళీ పతాక శీర్షికలకు ఎక్కింది. 2023 అల్లర్ల వేళ అనేక నేరాలకు పాల్పడినట్టు ఆరోపణలను ఎదుర్కొంటున్న మైతేయ్‌ల ర్యాడికల్ సంస్థ 'అరంబై తెంగోల్' (ఏటీ) నేత కనాన్ సింగ్‌ను సీబీఐ అరెస్ట్ చేయడంతో ఆదివారం ఉద్రిక్తత పెచ్చరిల్లింది. భగ్గుమన్న నిరసనల మధ్య రాష్ట్రంలో పలుచోట్ల కర్ఫ్యూ, అయిదు రోజుల పాటు ఇంటర్నెట్‌పై నిషేధం విధించాల్సి వచ్చింది. వివిధ పార్టీల ఎమ్మెల్యేలు 23 మంది ఆదివారం వెళ్ళి, గవర్నర్‌ను కలసి పరిస్థితిని వివరించి, సామరస్యపూర్వక పరిష్కారానికై అర్థించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వెరసి, కేంద్రం సుదీర్ఘ జాప్యం తర్వాత ఫిబ్రవరిలో ఎట్టకేలకు అసమర్థ బీరేన్ సింగ్ సర్కార్‌ను తప్పించి రాష్ట్రపతి పాలన విధించిందన్న మాటే గానీ, మణిపూర్‌ను యథాపూర్వ స్థితికి తీసుకురాలేకపోయింది. తాజా పరిణామాలే అందుకు నిలువెత్తు నిదర్శనం. మైతేయ్‌లకు ఎస్టీ హోదాను ఇవ్వడాన్ని కుకీ వర్గ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించడం రెండేళ్ళ క్రితం జాతుల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. ఆర్థిక ప్రయోజనాలు, భూయాజమాన్యంపై అసలే దీర్ఘకాలంగా రెండు వర్గాల మధ్య నెలకొన్న అసంతృప్తి ఆ తాజా పరిణామంతో మరింత చిచ్చు రేపింది. అలా 2023 మే 3 నుంచి రాష్ట్రం అక్షరాలా తగలబడుతూనే ఉంది. ఈ ఘర్షణల వల్ల 270 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. బీరేన్ సింగ్ సారథ్యంలోని అప్పటి బీజేపీ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల రీత్యా ఒక వర్గానికి కొమ్ము కాస్తూ, పక్షపాతధోరణితో వ్యవహరించినట్టు ఆది నుంచీ ఆరోపణలున్నాయి. చివరకు భద్రతా దళాలు సైతం మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడినట్టు వార్తలొచ్చినసంగతి మర్చిపోలేం. ప్రజలు, ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా, బీరేన్‌ను మార్చడానికి ఇష్టపడని బీజేపీ అధిష్ఠానం తీరా గత ఫిబ్రవరిలో ఆయనను పక్కకు తప్పించినా పుణ్యకాలం గడిచిపోయింది. 2022 ఫిబ్రవరి నాటి ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ మద్దతు కూడగట్టుకొని అధికారం చేపట్టినా, పట్టుమని పదిహేను నెలలకే రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. మొత్తం 60 మంది సభ్యు లున్న మణిపూర్ అసెంబ్లీలో నిజానికి బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలున్నారు. రాష్ట్రం అతలాకుతల మవుతున్న వేళ... బీరేన్ స్థానంలో అన్ని వర్గాలకూ అనుకూలుడైన కొత్త వ్యక్తిని సీఎం కుర్చీలో కూర్చోబెట్టి, రాష్ట్రపతి పాలనను నివారించి ఉండవచ్చు. కానీ, సీఎం అభ్యర్థిపై సొంత పార్టీలోనే ఏకాభిప్రాయం కుదరలేదు. పైగా, కుకీ%-%జో వర్గానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలు ఏడుగురు ఘర్షణలు మొదలైన నాటి నుంచి సభకు దూరంగా ఉండడం ఆ పార్టీకి తలనొప్పిగా తయారైంది. చివరకు, ఘర్షణలు మొదలైన 21 నెలల తర్వాత రాష్ట్రపతి పాలనే శరణ్యమైంది. కానీ, అప్పటికే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టయింది. ఈశాన్య భారత అభివృద్ధికి తామే బాటలు వేస్తున్నామంటున్న పాలక పార్టీ మణిపూర్ వ్యవహారాన్ని సరైన రీతిలో చక్కదిద్దలేకపోయిందన్న శాశ్వత అప్రతిష్ఠను మూటగట్టుకోవాల్సి వచ్చింది. రాష్ట్రపతి పాలన విధించినా, పర్వత ప్రాంత రాష్ట్రంలో పరిస్థితి నేటికీ నివురు గప్పిన నిప్పులానే ఉందని శని, ఆదివారం నాటి ఘటనలు మరోమారు ఋజువు చేశాయి. అక్కడి ఉద్రిక్తతను ప్రపంచానికి నివేదిస్తున్న విలేఖరులు సైతం శనివారం భద్రతా బలగాల దాడికి గురయ్యారు. పాత్రికేయులపై రాష్ట్రంలో పదే పదే జరుగుతున్న దాడులకు నిరసనగా చివరకు సోమవారం మణిపూర్‌లోని ప్రధాన పత్రికలన్నీ తమ పేపర్‌లో సంపాదకీయ స్థానాన్ని ఖాళీగా వదిలేశాయి. పత్రికలన్నీ సమష్టిగా నిలిచి ఇలా అరుదైన రీతిలో తమ నిరసన తెలియ జేయడం ఓ బలమైన సందేశం. మణిపూర్‌లో ఇప్పటికీ మామూలు పరిస్థితులు లేవనడానికి ప్రతీక. అసలు రెండేళ్ళ క్రితం ఘర్షణలు చెలరేగగానే ఆ ఏడాది జూన్ 4న కేంద్రం ముగ్గురు సభ్యుల విచారణ సంఘం వేసింది. పదే పదే పొడిగింపుల ప్రహసనంతో సదరు సంఘం కాలపరిమితి ఈ ఏడాది నవంబర్ దాకా దేకింది. అప్పటికైనా ఆ సంఘం కొత్తగా తేల్చేదేమిటో, దాని నివేదికతో ఒరిగేదేమిటో చెప్పలేం. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థ కుప్పకూలిందని 2023 ఆగస్టులో సుప్రీమ్ కోర్ట్ వ్యాఖ్యానించినా మన ఏలికలకు చీమ కుట్టినట్టయినా లేదు. నష్టనివారణలో చిత్తశుద్ధి కరవైంది. రాష్ట్రపతి పాలనతో పరిస్థితి మెరుగువతుందనుకుంటే అడియాసైంది. గవర్నర్ సైతం ఇంఫాల్ విమానాశ్రయం నుంచి ఇంటికి హెలికాప్టర్‌లో వెళ్ళాల్సిరావడం దిగ్భ్రాంతికరం. సాక్షాత్తూ బీజేపీ ఎంపీ ఒకరు 2020లో స్థాపించిన 'ఏటీ' సాయుధ పౌరసైన్యంగా మారి హింసకు పాల్పడి, ఆయుధాలను కొల్లగొట్టినట్టు కథనం. ఎవరెన్నిమార్లు అభ్యర్థించినా, ఇప్పటికీ ఆయుధాలను అప్పగించ లేదు. రేపు అవి మరే నేరగాళ్ళ చేతిలో పడి, ఎక్కడకు దారి తీస్తాయో ఊహించలేం. గతంలో పలు తీవ్రవాద వర్గాలు నిషేధానికి గురైనా, ఇప్పటికీ ఏటీని ఎందుకు నిషేధించలేదంటే జవాబూ లేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని పెదవి విప్పకపోవడం, ప్రపంచమంతా తిరుగుతున్నా ఈశాన్యంలో పర్యటించి భరోసా ఇవ్వకపోవడం సమర్థించలేం. ఇప్పటికైనా తీవ్రతను గుర్తించి, విభిన్న వర్గాల మధ్య సామరస్యానికి కృషి చేయాలి. హింస కన్నా అభివృద్ధి ముఖ్యమని నచ్చజెప్పాలి. వేలాది సగటు మణిపురీలు అనేక నెలలుగా శరణార్థి శిబిరాల్లో తలదాచుకోవాల్సి రావడం అన్ని పార్టీల సమష్టివైఫల్యం. ఇది ఇలాగే కొనసాగితే మానవత్వానికే మాయనిమచ్చ. దేశసమగ్రతకే ప్రమాదం.

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన



మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.**

తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు.

# మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు

మొదటి పేజీ తరువాయి

ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గరికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నాం..

మొదటి పేజీ తరువాయి

వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్ష తప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని, దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. సీఎం నిర్వహించిన సమీక్షలో సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**స్పందించిన జాతీయ మహిళా కమిషన్**

అనంతపురం జిల్లాలో యువతి హత్యపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. మీడియా కథనాలను సుమోటోగా తీసుకున్న కమిషన్.. హత్య ఘటనపై ఏం చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక పంపాలని ఏపీ డీజీపీకి లేఖ రాసింది

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

మొదటి పేజీ తరువాయి

గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఐఒఃసూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కారించి,పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు మెమొరండం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.11) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించి,పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి,రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా కోరారు.మంగళవారం రోజున జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ కు సంఘం ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తున్నదని ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని,మున్సిపల్ పట్టణాల్లో,నగర పంచాయతీల్లో ఉపాధి హామీ



పనులను పేదలకు,వ్యవసాయ కూలీలకు కల్పించాలని,ఉపాధి హామీ కార్మికులకు గడ్డపార,తట్ట,పారా,కొడవలి,గొడ్డలి లాంటి పనిముట్లు ఇవ్వాలని,పని ప్రదేశంలో కార్మికులకు త్రాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి అందించాలని,పని ప్రదేశంలో నీడ కోసం టెంట్,ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని,నూతన జాబు కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలని,నూతన పేర్లను కూడా చేర్చాలని,ఖాళీగా ఉన్న ఫీల్డ్ భర్తీ చేయాలని,పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాని,సమ్మర్ అలవెన్సులు,నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని,ఆధార్ కార్డుతో లింక్,ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు,కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని,చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి నెలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని,వాచర్లను,సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలని,సంవత్సరం మొత్తం పనులు కల్పించాలని,అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ ఇవ్వాలని,పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలని,పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలని,పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని,పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలని,గత ఎనిమిది సంవత్సరాలుగా ఒకే మండలంలో పనిచేస్తున్న ఏపీఓ లను వెంటనే మార్చాలని,ఖాళీగా ఉన్న ఏ పీ ఓ పోస్టులను భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన మెమోరండం ద్వారా ప్రభుత్వాన్ని నర్సింహ డిమాండ్ చేశారు.

# విద్యావాహిని విద్యా చైతన్య రథం తో బడిబాట ప్రచారం





**జనసముద్రం న్యూస్ జూన్ 11**
5 నుంచి 15 సంవత్సరాల పిల్లలందరిని మా ప్రభుత్వ బడిలో చేర్పించడని హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలం లో రెండవ రోజు విద్యా వాహిని చైతన్య రథం ద్వారా ఊరురా ప్రచారం నిర్వహించారు. మాకు ఒక్క అవకాశం ఇచ్చి మీ పిల్లలని మా పాఠశాల లో చేర్పిస్తే.. నిష్ణాతులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రైవేట్ కి మించి నాణ్యమైన విద్యనందిస్తూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉచితంగా పౌష్టికాహారం, సమ దుస్తులు, షూ, సాక్స్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తామన్నారు. విద్యార్థులను మా బిడ్డల వలే చూసుకుంటూ.. ఒత్తిడి లేని వాతావరణం లో సులభ రీతిలో డిజిటల్ ఉపకరణలతో విద్య నేర్పిస్తామన్నారు. పెద్ద పాపయ్యపల్లి ,చిన్న పాపయ్యపల్లి, కందుగుల, ధర్మరాజుపల్లి, కనుకులగిద్ద, జూపాక, రాంపూర్, రంగాపూర్ గ్రామస్తుల సలహాలు తీసుకుంటూ.. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయులు కేతిరి వెంకట నర్సింహా రెడ్డి, చిల్లప్ప అనురాధ, తక్కలపల్లి మాధవ రావు, ఎలగందుల మమత, తిరుపతి రెడ్డి, వీరన్న నాయక్, అంబి రజని, అరిగెల శ్రీనివాస్, ప్రదీప్, సమ్మిరెడ్డి, చంద్రగిరి మల్లేశం, సుమతి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.ం

# నిరుపేద వృద్ధురాలికి ఆర్థిక సహాయం అందచేత.



**ఏటూరునాగారం, జనసముద్రం న్యూస్, జూన్ 11.**
ఏటూరునాగారం మండల ప్రాంతానికి చెందిన అనుము సమ్మక్క ఉండటానికి సరైన ఇల్లు లేని దినస్థితిలో జీవిస్తుంది అని తెలుసుకున్న ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులు ఆమె ఇంటికి వెళ్లి చూడగా ఆమె కరెంట్ కూడా లేక జీవిస్తున్న దిన స్థితి చూసి చలించిపోయారు. ఆమె పరిస్థితి ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ గ్రూప్ లో వివరించగ దాతలు వెంటనే స్పందించి సుమారు పదివేల రూపాయల విలువచేసే వంట సామాగ్రి, కరెంట్ సౌకర్యం, నిత్యావసర సరకులు, టేబుల్ ఫ్యాన్,వంట గ్యాస్ ఇచ్చి ఆమెకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా సమ్మక్క ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ వహీద్, మహమ్మద్ మున్నా, జగన్నాథం నాగ సాగర్, గద్దల చరణ్, అరవింద్, రాజేష్, జానకి, రాజేష్, రెడ్డి రోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యత...

- హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**జనసముద్రం న్యూస్ జూన్ 11**
నిరుపేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యతని , ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం అందించినప్పుడే సర్కార్ ధావాఖానాలపై నమ్మకం ఏర్పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణ బిజెపి శ్రేణులతో కలిసి స్థానిక ప్రభుత్వాసుపత్రిని గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పై, రోగుల సమస్యల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ముఖ్యంగా నిరుపేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు అందే పరిస్థితి లేదని ఆరోపించారు, పలు వైద్య విభాగాల సేవలు అరకొరగా అందే దుస్థితి లు





ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు సరిగా లభించకపోవడంతో, నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం కోసం భూములు , ఇల్లు , వాకిలి అమ్ముకునే పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలకు ప్రభుత్వాసుపత్రిలో, అన్ని రకాల వైద్య సేవల తో నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాసుపత్రులలో మౌలిక వసతుల కల్పన కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. . ముఖ్యంగా హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఆసుపత్రిలో రోగులు పలు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వస్తున్న ప్రజలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య భద్రత కోసం పెద్దపీట వేసిందని , ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరోగ్య భద్రత కోసం ఆలోచించి తగిన నిర్ణయాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు ,మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి ,మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓడ్నాల చంద్రిక ,బిజెపి సీనియర్ నాయకులు ఎంసాని శశిధర్ ,తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్ ,యల సంజీవరెడ్డి ,అంకతీ వాసు ,వడ్నాల విజయ్ ,గంట సంపత్ ,కొల్లిపాక వెంకటేష్, పోతుల సంజీవ్ ,బోరగాల సారయ్య , వృత్తిక్ ,దేవేంద్ర ,మాధవి ,బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య, గుడిపాటి కొండల్ రెడ్డి ,యాట రాజేష్ కన్నా ,క్యాష్ వెంకటేష్ గుర్రం సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించనున్న ఎమ్మెల్యే పాయం.




**జన సముద్రం న్యూస్,పినపాక, జూన్ 11.**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించనున్నారని ఎంపీడీవో సునీల్ కుమార్ తెలియజేశారు. ఆయన మంగళవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ 12వ తేదీ ఉదయం 10 గంటలకు మోడల్ హౌస్ ప్రారంభం తో పాటు సీతంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళకు ఎమ్మెల్యే పాయం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ చిత్రపటాలకు క్షీరాభిషేకం...

- అర్చకులకు సంక్షేమ నిధి ట్రస్ట్ లో ప్రత్యేక పథకాలు..
- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన దూప దీప నైవేద్య అర్చకులు..



- ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి..

**జనసముద్రం న్యూస్ జూన్ 11 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండలం ధూపదీప నైవేద్య సంఘం అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ ఈరోజు హన్మకొండ జిల్లా కేంద్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆఫీస్ నందు ధూప దీప నైవేద్య అర్చకులకు సంక్షేమ పథకాలను అర్చక ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్ట్ లో పథకాలు ప్రవేశ పెట్టారు అందులో దూప దీప నైవేద్య అర్చకులకు 20 సంవత్సరాలు పైన సర్వీస్ చేసి ఉంటే మరణాంతరం 4,00,000 లక్షల రూ,, 15 నుండి 20 సంవత్సరాలు మధ్య సర్వీస్ చేసి ఉంటే 3,00,000 రూ,,10 నుండి 15 సంవత్సరములు సర్వీస్ చేసి ఉంటే 2,00,000 లక్షల రూ,, పది సంవత్సరములు లోపల సర్వీస్ చేసి ఉంటే 1,00,000 లక్ష రూపాయల వరకు గ్రాంట్ క్రింద ఇవ్వబడును, అలాగే మెడికల్ రియంబర్స్మెంట్ గ్రాంట్ 2,00,000 లక్షల రూ,, వివాహాలకు గ్రాంట్ 1,01,116 రూ ,,ఉపనయనములకు 50,000 వేలు రూ,, ఇంటి నిర్మాణం కోసం గ్రాంట్ 50,000 రూ,, ఇల్లు మరమ్మత్తు కొరకు 30,000 రూ,, ఉన్నత చదువుల కొరకు 35,000 రూ,, విధులు నిర్వహించలేని వికలాంగులైన అర్చకుల కొరకు కనీసం 5 నుండి 10 సంవత్సరాల సేవ చేసి ఉంటే 1,00,000 లక్ష రూ,, 10 సంవత్సరముల పైన సర్వీస్ చేసిన వారికి 2,00,000 లక్షలు, రూపాయలు ప్రత్యేక గ్రాండ్ సౌకర్యము కల్పించడం జరిగినది ఈ యొక్క సంక్షేమ పథకములను అందించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం అలాగే వేద ఆశీర్వచనాలు అందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంనకు ధూప దీప నైవేద్య సంఘం హనుమకొండ జిల్లా నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దూప దీప నైవేద్య సంఘం అర్చకులు అర్చక జే ఎ సి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచన

- మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.11) జనసముద్రం న్యూస్ బోడుప్పల్:-**
ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహెూతర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13,27,28వ డివిజన్ లో టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ





కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,కమీషనర్ శైలజ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములు,బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,13 డివిజన్ కార్పొరేటర్ దానగాళ్ల అనిత యాదగిరి,28 వ డివిజన్ చీరాల నర్సింహా,27 వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ తోటకూర రజిత రాజు యాదవ్,మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,పులకండ్ల జంగా రెడ్డి,బొమ్మక్ కళ్యాణ్,సుమన్ నాయక్,పద్మారెడ్డి,కీసర గుట్ట బోర్డు మెంబెర్ రాపోలు పెద్ద శంకరయ్య,సీనియర్ నాయకులు నత్తి మైసయ్య,కంటెస్ట్ కార్పొరేటర్లు రాపోలు ఉపేందర్,శ్రీనివాస్ రెడ్డి,లింగంపల్లి వెంకటేష్ గౌడ్,హరినాథ్ రెడ్డి,మధు సుధన్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**జన సముద్రం న్యూస్ జూన్ 11**
గంగారం.మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు గంగారం మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు చూచనల తో ఈ రోజు గంగారం మండలం కొడిశలమిట్ట గ్రామానికి చెందిన ఈసాల కృష్ణారావు భార్య ఈసాల సరోజన కు కడుపులో గడ్డ కావడంతో గత 2నెలల క్రితం అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరి ఆపరేషన్ చేయించుకుంది కాగ కొడిశలమిట్ట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలుపగా పేద కుటుంబానికి చెందిన వీరికి ఆర్థికంగా సహాయం అందించాలని మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కు తెలియజేయగా మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క కు చెప్పారు.వెంటనే స్పందించిన మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 25000 ఇరవై అయిదు వేయిల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి ఈ రోజు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈసాల సారయ్య (బొట్టు) ఐలబోయిన రాంబాబు పూల్సం సురేష్ మూతి రమేష్ పాల్గొన్నారు.



# తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి - ఒమన్ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు

**ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ జూన్ 11**

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఒమన్ శాఖ నూతన కార్యవర్గాన్ని కోర్ కమిటీ సభ్యులు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య, సభ్యులు పాలాజీ శ్రీనివాస్, అమరగోండ తిరుపతి, పెరుగు మల్లికార్జున్, ఎరుకల రాజు గౌడ్, వీరి ఆధ్వర్యంలో నియమించమనీ కల్లెడ భూమయ్య తెలిపారు. ఈ కార్యవర్గం ఒమన్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న గల్ఫ్ కార్మికులకు సేవలందించే లక్ష్యంతో నియమించబడిందనీ అన్నారు ఈ కార్యవర్గంలో జగడాల సత్తన్న అధ్యక్షులుగా, బల్జే రవి ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించామని తెలిపారు అలాగే వివిధ ప్రాంతాల కోఆర్డినేటర్లను నియామకం



జరిగిందని తెలిపారు మస్కట్ కోఆర్డినేటర్ నగునూరు రాజు, గోగు దేవరాజ్, నిజువ కోఆర్డినేటర్ పెంచాల రాజు, సలాల్ల కోఆర్డినేటర్స్ తెనుగు లచ్చన్న, సంధ వేణి లచ్చన్న, ఎంబడి రవి, ఇబ్రి కోఆర్డినేటర్ గొల్లపెల్లి చంద్రమౌళి, సోహర్ కోఆర్డినేటర్ జగడాల చంద్రమౌళి, రుస్తాక్ కోఆర్డినేటర్ పత్తి జలపతి రెడ్డి, బురైమి కోఆర్డినేటర్ కొండయ్య,రాజు నియమించామని కల్లెడ భూమయ్య తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జగడాల సత్తన్న మాట్లాడుతూ"ఈ నూతన కార్యవర్గం ఒమన్ దేశం పనిచేస్తున్న తెలుగు కార్మికుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, అవసరమైన సేవలు సమృద్ధిగా అందిస్తామని నాకు ఈ పదవి ఇంకొంచెం బాధ్యతలను పెంచిందని ఈ కార్యవర్గాన్ని ఏర్పాటుచేసిన కోర్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్.

**జన సముద్రం న్యూస్, పినపాక, జూన్ 11.**

ఇందిరమ్మ ఇల్లులు పేదలపాలిట వరం లాంటివని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ అన్నారు. మంగళవారం పినపాక మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్ట్ విలేజ్ అయిన భూపాలపట్నం గ్రామపంచాయితీ నందు వివిధ స్థాయిలలో నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ పీడీ శంకర్ తో కలిసి పరిశీలించినారు. లబ్దిదారులతో మాట్లాడి త్వరితగతిన ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని,ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చ.అడుగులకు తగ్గకుండా 600 చ.అడుగులకు పెరగకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. మంజూరు పత్రాలు అందుకుని కట్టుకోవడానికి సిద్ధంగా వున్న లబ్దిదారులు నిర్మాణం చేపట్టే ముందు పంచాయతీ కార్యదర్శి కి , హౌసింగ్ ఏఈ కి



తెలియజేసి వారి చేత మార్కింగ్ ఇవ్వబడి, మొబైల్ యాప్ ద్వారా గ్రౌండ్ లెవల్ ఫోటోలను జియో టాగింగ్ చేసిన తర్వాత మాత్రమే ఇంటి నిర్మాణం ప్రారంబించాలన్నారు. నిబంధనల మేరకు నిర్మించుకున్న అందరు లబ్దిదారులకు స్టేజ్ లను బట్టి ఎప్పటికప్పుడు బిల్స్ చెల్లించడం జరుగుతుందని, ఇప్పటి వరకు భూపాలపట్నం గ్రామపంచాయితీ పరిధిలో బేస్మెంట్ పూర్తి చేసుకున్న 35 మంది లబ్దిదారులకు బేస్మెంట్ బిల్ ఒక లక్ష రూపాయలు, స్లాబ్ లెవల్ పూర్తి చేసుకున్న 12 మంది లబ్దిదారులకు మరో లక్ష రూపాయల బిల్ నేరుగా లబ్దిదారుల అకౌంట్ కి జమ చేయడం జరిగిందన్నారు. బిల్స్ చెల్లించడంలో ఎటువంటి జాప్యంలేదని,అయితే నిబంధనలు పాటించకుండా ఇంటి నిర్మాణం చేపడితే మాత్రం పైకము చెల్లించబడదని వారు తెలియజేసారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మాణం పూర్తి చేసుకోని ప్రారంబోత్సవానికి సిద్దంగా వున్న ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించి చాలా బాగా నిర్మించారని కితాబు ఇచ్చారు. ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులు అందరూ మోడల్ హౌజ్ ని సందర్శించి ప్రభుత్వం అందించే సొమ్ముతో ఇల్లు ఎలా పూర్తి చేసుకోవాలో తెలుసుకొని ఆర్థికంగా అదనపు భారం పడకుండా ఇల్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సునీల్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ వినిత , కార్యదర్శులు చంద్రకుమార్, అశోక్, ఉమామహేష్ ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని అరెస్ట్ హేయనీయం : కర్నె బాబురావు.

**జన సముద్రం న్యూస్, మణుగూరు, జూన్ 11.**

ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్ట్ హేయనీయమని సామాజిక సేవకులు, విలేఖరి కర్నె బాబురావు అన్నారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమని, సీనియర్ జర్నలిస్టుగా 50 ఏళ్ల సుదీర్ఘ అనుభవం కల కొమ్మినేని అరెస్టును ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏపీలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలుగుతుందన్నారు. మీడియా పై అక్కడి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకుంటుందని పేర్కొన్నారు. సాక్షి టీవీ డిబేట్? లో జరిపిన చర్చల్లో దొర్లిన వ్యాఖ్యలను



ఖండించడం కూడ జరిగిందన్నారు. అయినా కొమ్మినేని శ్రీనివాస్ రావును అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. ప్రజలపక్షాన పనిచేస్తున్న జర్నలిస్టులకు ముప్పు వాటిల్లేలా అధికార పార్టీనేతలు వ్యవహరించడాన్ని ముక్తకంఠంగా ఖండిస్తున్నామని చెప్పారు. ప్రశ్నించే జర్నలిస్టుల గొంతు నొక్కాలని చూడడం సరికాదన్నారు. ప్రజాస్వామ్య వికాసానికి పత్రికా స్వేచ్ఛ ఎంత అవసరమో పత్రికా స్వేచ్ఛ వర్ధిల్లడానికి ప్రజాస్వామ్యం అంతే అవసరమని, ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛకు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలనుమానుకోవాలని హితవు పలికారు. వెంటనే సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సోనియా గాంధీ విగ్రహాలపై వివాదం: "రూ. 250 కోట్లు అవసరమా?"

- **సామాజికవేత్త కాశెట్టి కుమార్**

**జనసముద్రం న్యూస్ జూన్ 11**

తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ విగ్రహాల ఏర్పాటు ప్రతిపాదనపై తీవ్ర దుమారం రేగుతోంది. సామాజికవేత్త కాశెట్టి కుమార్ మంగళవారంరోజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో సోనియా గాంధీ విగ్రహానికి రూ. 25 లక్షల చొప్పున మొత్తం రూ. 250 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రైవేట్ టెండర్లు పిలిచే అవకాశం ఉందని వచ్చిన వార్తలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఒకవైపు జీతాలు లేవని, అప్పు పుట్టలేదని ప్రభుత్వం అంటున్నప్పుడు, రూ. 250 కోట్లు ఖర్చు చేసి సోనియా గాంధీ విగ్రహాలు పెట్టడం ఎంతవరకు సమంజసం?" అని కాశెట్టి కుమార్ ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలకు కూడా భారీగా ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. "బతికున్నప్పుడు విగ్రహాలా?" సోనియా గాంధీ బతికి ఉండగానే విగ్రహాలు ఏర్పాటు చేయడంపై కాశెట్టి కుమార్ అభ్యంతరం



వ్యక్తం చేశారు. "బతికి ఉన్నప్పుడు విగ్రహాలు చేయడం సరైన పద్ధతి కాదు. కాంగ్రెస్ నాయకులే చాలామంది సోనియా గాంధీకి బతికున్నప్పుడు విగ్రహాలు చేయవద్దని నాకు ఫోన్ చేసి చెబుతున్నారు," అని ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించాలని ఆయన కోరారు. అవసరం లేని ఖర్చు, ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలి. విగ్రహాల ఏర్పాటుకు బదులుగా ఆ నిధులను పేద పిల్లల స్కూళ్ల నిర్మాణానికి, అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వడానికి ఉపయోగించవచ్చని కాశెట్టి కుమార్ సూచించారు. "నిన్న విదేశాల నుంచి వచ్చిన అందగత్తెల పోటీలకు, వారికి బనాయించడం, చేతులు పిసుక్కోవడం వంటి రిమార్కులు వస్తున్నాయి. ఇవన్నీ చాలా చెడ్డ విషయాలు," అని ఆయన తీవ్రంగా విమర్శించారు. సోనియా గాంధీ విగ్రహాలకు బదులుగా సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కాశెట్టి కుమార్ డిమాండ్ చేశారు. "వారు మన దేశానికి సేవ చేశారు. అటువంటి విగ్రహాలు పెట్టండి," అని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.11) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో బీబీనగర్ తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొని భూభారతి రెవెన్యూ నూతన చట్టంపై రైతులకు అవగాహన కల్పించి,రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి,వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ పీఏస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ వెంకటరెడ్డి, నెమరగోముల, మీది తండా గ్రామపంచాయతీ కార్యదర్శులు కవిత, స్వప్న, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రూ.1.98 కోట్లతో నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం

- **శేషసాయి నగర్ కాలనీ,మల్లిఖార్జున నగర్ కాలనీలకు వరద ముంపు,ప్రమాదాల నుంచి విముక్తి**
- **అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



**జనసముద్రం న్యూస్ జూన్ 11**

ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్,మల్లిఖార్జున నగర్ కాలనీలకు ముంపు నుంచి విముక్తి లభించేలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రెండు కాలనీలకు ముంపు, ప్రమాదాల సమస్యల పరిష్కారానికి రూ.1.98 కోట్లతో నాలాకు ఇరువైపులా రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నట్టుగా చెప్పారు.మంగళవారం రోజున కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,మున్సిపల్ అధికారులతో కలిసి ఉప్పల్ లోని శేషసాయి నగర్,మల్లిఖార్జున నగర్ లలో విస్తృతంగా పర్యటించారు.కాలనీలలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు.త్వరలోనే శేషసాయి నగర్ లో సీసీ రోడ్లు నిర్మాణం పనులను సైతం ప్రారంభం కానున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల,డిఈ.వెనాల్ గౌడ్,మోదుగు మోహన్ రెడ్డి,నర్సయ్య,శ్రీనివాస్ రెడ్డి,సత్తి రెడ్డి,గజ్జల వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,శివ శంకర్,రాకేష్ నాయక్,విప్లవ్ రెడ్డి,అచ్చన శ్రీనివాస్,పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలి....

- **పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకరమైన జీవితం.**
- **హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య**



**జనసముద్రం న్యూస్ జూన్ 11 హుజురాబాద్:**

ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు వేడుకలకు మొక్కలు నాటాలనీ, దీంతో పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవితం ఏర్పడుతుందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ అంగన్వాడీ టీచర్, సామాజిక కార్యకర్త కోటోజు జ్యోతిరాణి కుమారుడు సాయికిరిటి జన్మదినం సందర్భంగా హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, వార్డ్ అధికారులు నూనె రమేష్, రొడ్డ సురేష్, అందె రవీందర్, వెంకటరమణ, రజిత, నాగమణి, అనుషలు పలు రకాల ఔషధ మొక్కలను మున్సిపల్ ఆవరణంలో నాటడం జరిగింది. ఎవరైనా జన్మదిన, వివాహ వేడుకలకు కేకులు కట్ చేసి డబ్బులు దుబారా చేస్తే బదులు ఆరోగ్యాన్ని ఇచ్చే ప్రజాసంక్షేమాన్ని ఆశించి విరివిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి అన్నారు. జ్యోతి రాణి గత 20 ఏళ్లుగా తమ పిల్లల పుట్టినరోజుకు మొక్కలు నాటడం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీగా రావడం అభినందనీయమన్నారు. మరియు విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి వీలుగా జ్యోతి రాణి సుమారు 10,000 రూపాయల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను హుజురాబాద్ లైబ్రరీకి అందజేయడం జరిగిందనీ, ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మండల యాదగిరి, సీనియర్ పాత్రికేయులు ఆనుమాస రాజేందర్, పరాంకుశం కిరణ్ కుమార్, గడ్డం హర్షవర్ధన్, చిలుకమారి సత్యరాజు, కె శ్రీధర్, సబ్బని వెంకటేష్, భాషబోయిన రాజు, ఆయుర్వేద వైద్యుడు సుధాకర్, అంగన్వాడీ టీచర్లు సుకన్య, సబిత, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా పూరేళ్ళ నితీష్ నియామకం

**జనసముద్రం రామకృష్ణాపూర్ జూన్ 11**

జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మందమర్రి మండలం,రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పురేళ్ళ నితీష్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం సంఘ కార్యాలయంలో నితీష్ కు జాతీయ బీసి సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఊదరి చంద్రమోహన్ గౌడ్ నియామక పత్రం అందజేసి జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా నితీష్ మాట్లాడుతూ బాధ్యత రావడం చాలా సంతోషంగా ఉందని,విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని బీసీ విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని,నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పగించిన జాతీయ బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు విక్రమ్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంతేశ్వర్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పూదరి చంద్రమోహన్ గౌడ్,గౌరవ అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ లకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.



# ఆస్పత్రి సేవలపై నమ్మకం కలిపించలేకపోతున్న యాజమాన్యం

**జనసముద్రం రామకృష్ణాపూర్ జూన్ 11**



రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సింగరేణి కాంగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం దృష్ట్యా డిస్పెన్సరీ ఏరియా ఆసుపత్రులను నిర్మించిన యాజమాన్యం సరైన డాక్టర్లను నియమించకపోవడం మందులను అందుబాటులో ఉంచకపోవడంతో కార్మికులకు సింగరేణి ఆసుపత్రులపట్ల నమ్మకం కోల్పోతున్నదని విమర్శించారు. ఒకవైపు యాజమాన్యం రిఫరల్ వ్యవస్థను తగ్గించాలని కార్మికులకు న్యాయం నాణ్యమైన వైద్య సేవలు అందించాలని చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అందుబాటులోకి రావడంలేదని,ఏరియా ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల కొరకు స్కానింగ్ మిషన్లు కానీ, నవజాత పిల్లల కొరకు ఇంక్యుబేటర్లు గాని అందుబాటులో లేకపోవడం మూలంగా పక్కనున్న పట్టణాలకు పంపించడం వలన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా యాక్సిడెంట్ రిపోర్ట్ తో హాస్పటల్ అడ్మిట్ అయిన తర్వాత ఫిట్ ఇచ్చేంతవరకు ఆసుపత్రిలో ఉంచుకోవడం వల్ల మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, చివరకు యాజమాన్యం ఏర్పాటుచేసిన సి.టి స్కానింగ్ మిషన్ పని చేయకపోయినా పట్టించుకోవడంలేదని, రక్త పరీక్షలను నిర్వహించే పరికరాలు,టెక్నీషియన్ల సంఖ్యను పెంచాలని అన్నారు. మరోవైపు గెలిచిన సంఘం ఏరియాలో జరిగే స్ట్రక్చరల్ సమావేశాల్లో కార్మిక సమస్యలను పై యాజమాన్యంను ప్రశ్నించకపోవడం వలన కార్మిక సంక్షేమం కుంటుపడుతున్నదని, స్ట్రక్చరల్ సమావేశాలలో మాట్లాడుతున్నామని చెబుతున్న నాయకులు సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదో కార్మికులకు చెప్పాలని,ఓడిన సంఘాల వలె వినతి పత్రాలు ఇవ్వడం మానుకొని గత స్ట్రక్చర్ సమావేశాలలో పెట్టిన డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదని యాజమాన్యాన్ని నిలదీసే తత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. మెడికల్ కార్డుపై ట్రీట్మెంట్ కొరకు కార్పొరేట్ హాస్పిటల్ కీ వెళ్ళినప్పుడు ట్రీట్మెంట్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కార్పొరేట్ ఆసుపత్రులలో పి.ఆర్.ఓ లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట్ స్వామి,ట్రెజరర్ వడ్లకొండ ఐలయ్య, వైస్ ప్రెసిడెంట్ అలవాల సంజీవ్, ఆర్గనైజర్ లింగాల రమేష్,సివిల్ ఫిట్ సెక్రటరీ రాజ్ కుమార్,కాసిపేట 2 అసిస్టెంట్ పిట్ కార్యదర్శి డి.సురేష్, విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# మీ ఇంట్లో కూడా మహిళా ఉందనే విషయాన్ని గ్రహించండి.

- మహిళలను కించపరిచే వ్యాఖ్యలు సరికాదు
- రాజధాని మహిళలను కించపర్చిన వైసిపికి చెందిన వ్యక్తులను,సాక్షి ప్రతినిధులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి
- సాక్షి పత్రిక,టీవీ చానల్ ప్రసారాలను నిలిపేయాలని పుట్టపర్తి లో మహిళలు ర్యాలి
- మద్దతు తెలిపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,జూన్ 11:-**
అమరావతి రాజధాని మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వైసిపి నేతలకు సూచించారు.ప్రతి ఇంట్లో మహిళను ఏ విధంగా గౌరవిస్తామో ఆదే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను తమ ఇంటి ఆడ బిడ్డలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అమరావతి మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి పత్రిక,టీవీ చానల్ ప్రసారాల్లో కోట్లాది ప్రజలను అవమాన పరిచేలా వ్యాఖ్యలు చేసిన సాక్షి ప్రతినిధులు,వాటిని ప్రోత్సహించిన సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పుట్టపర్తి మున్సిపాలిటీలో వందలాది మంది మహిళలు,టీడీపీ అనుబంధ సంఘాల మహిళా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ర్యాలీ చేస్తున్న మహిళలకు మద్దతు తెలిపారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, హిందూ మహిళలను కించపరిచే విధంగా వేశ్యల రాజధాని అని సాక్షి లో వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య గా అభివర్ణించారు.జగన్ సతీమణి భారతి కూడా ఒక మహిళా అదే ప్రాంతంలో నివాసం ఉన్నారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వైసిపి నేతలకు సూచించారు. మహిళలను ప్రతి ఒకరు గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఏ పార్టీలో మహిళలు ఉన్నా వారిని గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మన ఇంట్లో కూడా మహిళలు,అడ బిడ్డలు ఉన్నారనే విషయాన్ని ప్రతి మనిషి గుర్తు పెట్టుకోవాలి.నోరు ఉందని మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం మంచిది కాదని హితవు పలికారు. మహిళలపై కించపరిచే విధంగా వ్యాఖ్యలు సాక్షి ప్రతినిధులు,యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.మహిళల ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపైన,సాక్షి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు మహిళలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పద్మ, అయిషా,భాగ్య,ఆశ,మాబు, ప్రతిభ,సాయి లీల,జ్యోతి, స్నేహలత,లక్ష్మీ కుమారి, రాధమ్మ, బుక్కపట్నం మాజీ సర్పంచ్ యశోదమ్మ,జిల్లా మండలం మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు,

# హీరో బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రం న్యూస్, జూన్ 11, మాచర్ల, వెల్దుర్తి**
నందమూరి నటసింహం, ప్రముఖ సినీ నటుడు, హిందూపురం టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చారిత్రక, జానపద, పౌరాణిక పాత్రలు పోషించి మెప్పు పొందిన కథానాయకుడు బాలయ్య అని అన్నారు. ప్రజా జీవితంలో భాగంగా హిందూపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న వ్యక్తి అని కొనియాడారు.

# వరికెపూడిశెల ప్రాజెక్టు సాధకుడు పల్నాడు శ్రీను కి పుట్టినరోజు శుభాకాంక్షలు : వరికెపూడిశెల జలసాధన సమితి



**జనసముద్రంన్యూస్, జూన్ 11, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా**
వరికపుడిశెల ప్రాజెక్ట్ కోసం నిరాహార దీక్షలతో చెప్పులు కూడా వేసుకోకుండా, రైతు దీక్ష తీసుకొని, విరామం లేని పోరాటంతో గడిచిన పది సవంత్సరాలుగా పట్టువదలని విక్రమార్కుడి లా ప్రయత్నిస్తూ తనకంటూ ఉన్నత వ్యక్తిత్వాన్ని ,గుర్తింపుని తెచ్చుకున్న పల్నాడు శ్రీను కి వరికపూడిశెల జలసాధన సమితి ప్రతి ఒక్కరూ మంగళవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిలమత్తూరులో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు జూన్ 11**
శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 66వ జన్మదిన వేడుకలు చిలమత్తూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి తర్వాత రక్తదాన శిబిరాన్ని ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి, జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్, అంజనప్ప, లక్ష్మీ నరసింహులు, గౌరీ శంకర్, బాలాజీ, బేకరి గంగాధర్, లక్ష్మీనారాయణ యాదవ్, వైస్ ఎంపీపీ బయప్ప,అశ్వర్థప్ప, నందీష్, తిప్పారెడ్డి, వేమనారాయణ, అగ్గి శ్రీన సత్యనారాయణ, బయపరెడ్డి, రామచంద్రప్ప, వెంకటేష్, శ్రీరామప్ప, ఓబులప్ప, గోవిందప్ప, సూరి, పందిపర్తి గంగాధర్ సూర్యనారాయణ, చంద్ర, చెన్నమ్మ, లక్ష్మీదేవి, విజయలక్ష్మి తదితర నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు..

# 10వ తరగతిలో 595 మార్కులు సాధించిన గౌకనపల్లి సరస్వతి పుత్రుడిని సత్కరించిన కూటమి నాయకులు



**ఎన్ పి కుంట,జన సముద్రం న్యూస్,జూన్ 11:-**
శ్రీ సత్యసాయి జిల్లా ఎన్ పి కుంట మండలం,గౌకనపల్లి గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో షేక్ నూర్ మహమ్మద్,షేక్ నస్రీన్ బాను దంపతులకు పుట్టిన షేక్ అహమ్మద్ హుస్సేన్ కోడిహినహళ్లి ఏ పి ఆర్ ఎస్ స్కూల్ నందు 10వ తరగతి లో 595 మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ విజయవాడలో ప్రతిభా పురస్కారం అందించి సత్కరించారు.అలాగే శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్,పుట్టపర్తి ఎం ఎల్ ఏ సింధూరా రెడ్డి,బి సి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కూడా ప్రతిభా పురస్కారం అందించి సత్కరించారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమివుల్లా మాట్లాడుతూ మా గ్రామానికి అంతటి పేరు ప్రతిష్టలు తెచ్చిన సరస్వతీ పుత్రుడిని సంత్కరించడం చాలా గర్వంగా ఉందని, విద్యార్థులు అందరూ ఇదే స్ఫూర్తితో బాగా చదువుకొని సత్యసాయి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ వి ఏ ఓ జి ఓబులరెడ్డి,మాజీ సర్పంచ్ జల్లా రామగంగి రెడ్డి,జి రఘు రెడ్డి,జి మల్లారెడ్డి,కే మహేశ్వర్ రెడ్డి,జి నాగేశ్వర్ రెడ్డి,జి ప్రసాద్ రెడ్డి,ఏలూరి పెద్ద బయన్న,జి రాజా రెడ్డి,ఎస్ వి సుబ్బారెడ్డి,షేక్ మహబూబ్ బాషా,కొవ్వూరి మహేష్, దరిశా సుబ్బారాయుడు, జె యాకోబు, మొగల్ బాబాఫక్రోద్దీన్, మొగల్ షమీవుల్ల, మీసేవ మహబూబ్ బాషా, అల్లాబకష్, షకీరున్, బీ హయాతున్, బిరెడ్డెమ్మ, రహమత్ బి, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనసేన పార్టీ పేరుతో ప్రజలకు న్యాయం చేస్తానని 50 లక్షలు డబ్బులు గుంజిన వైనం .



**జనసముద్రం న్యూస్ జూన్ 11, పల్నాడు జిల్లా ప్రతినిధి.**
ప్రమీల నేను దుర్గి నుండి వచ్చాను గురజాల నియోజకవర్గం సమన్వయ కర్త కటకం అంకారావు విదేశాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఘర్షణ జరిగిన సంఘటనలో బెయిల్ ఇప్పిస్తానని సుమారు 50 లక్షలు బేరం కుదుర్చుకున్న తరువాత మేము మూడు తపాలా డబ్బులు ఇచ్చాము బెయిల్ రాకపోగా తిరిగి డబ్బులు అడిగితే ఏం చేసుకుంటారో చేసుకో అని బాధితురాలను బెదిరిస్తున్న వైనం గ్రీవెన్స్ సందర్భంగా పలనాడు జి ల్లా ఎస్పీ గారికి గురజాల నియోజకవర్గం సమన్వయ కర్త పై ఫిర్యాదు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కార్పొరేట్ కబంద హస్తాల నుంచి తల్లిదండ్రులను రక్షించాలి

- నిబంధనలు తుంగలో తొక్కుతూ అనుమతులు లేకుండా సీబీఎస్ఈ నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలి
- విద్యాసంస్థల పేరుతో పుస్తకాలను ముద్రించి ఆన్లైన్లో అమ్ముతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- జిల్లా విద్యాశాఖ సంబంధించి కార్పొరేట్ విద్యాసంస్థలపై వేసిన త్రిమన్ కమిటీ ఎటు పోయింది??
- వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ దగ్గర ధర్నా




**కదిరి,జన సముద్రం న్యూస్, జూన్ 11 : -**
శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని పుస్తకాల పేరుతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యా సంస్థ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, బాబ్జాన్ మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు సిబిఎస్సిఈ అనుమతిలు లేకపోయినా,విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పుస్తకాలను విద్యాసంస్థలు అమ్మకుండా ఆన్లైన్ ద్వారా జొమాటో,స్విగ్గి రూపంలో ఇంటికి శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాల పుస్తకాలను పంపుతున్నారు. అనుమతులు లేకుండా ప్రీ ప్రైమరీ కి అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో విచ్చలవిడిగా సీబీఎస్సీ ఇంటర్నేషనల్ పేరుతో రెండు లక్షల రూపాయల నుంచి మూడు లక్షల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్న విద్యా దోపిడి విద్య మాఫియా చేస్తున్న విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థల వైపు కన్నెత్తి కూడా చూడ కూడా వాళ్ళు ఇస్తున్నటువంటి మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని పేర్కొన్నారు.జిల్లా డీఈఓ నెల క్రితం కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పుస్తకాల వ్యాపారం ముందస్తు అడ్మిషన్లు అనుమతులు లేకుండా నడుపుతున్న వాటిపైన త్రీమాన్ కమిటీ నియమించి వాటిని అరికడతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ త్రీమాన్ కమిటీ ఎటువైపు పోయిందని ప్రశ్నించారు.కార్పొరేట్ విద్యాసంస్థలలో సి బ్యాచ్ ఐకాన్ ఐపీఎల్ ఒలంపియాడ్ టెక్నో రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసే లక్షల రూపాయల ఫీజుల దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీనీ అరికట్టకపోతే పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు గణేష్, అఖిల్,మహేష్ నాయక్, సాయికుమార్,ఏ గణేష్ గంగాద్రి,జగన్మోహన్,పవన్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ దండు మారెమ్మ సేవాలాల్ మహారాజ్ జాతరకు హాజరైన మంత్రి

- మంత్రికి ఘన స్వాగతం పలికిన శెట్టిపల్లి గ్రామ ప్రజలు



**సంబేపల్లి, జనసముద్రం న్యూస్ జూన్ 10:-**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం సంబేపల్లి మండలం, శెట్టిపల్లె పెద్దబిడికి గ్రామంలో జరిగే శ్రీశ్రీశ్రీ దండు మారెమ్మ సేవాలాల్ మహారాజ్ జాతరలో పాల్గొని మారెమ్మ తల్లికి పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా సంబేపల్లి మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రివర్యులకు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి క్యాంపు కార్యాలయంలో రౌతు శివశంకర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 11**
మండిపల్లి అభిమాని రౌతు శివశంకర్ జన్మదిన వేడుకలు మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

- ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న మంత్రి



**రాయచోటి, జన సముద్రం న్యూస్ జూన్ 11**
ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ... ప్రజలు ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

# జైన్ హాఖీకా శుభకార్యంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దంపతులు



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 11:**
రాయచోటి మండలానికి సిబ్యాల గ్రామంలో జాకీర్ కుమారుడు జైన్ ఆఖిక శుభకార్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన సతీమణి హరితమ్మ తో పాటు హాజరై, జైన్‌ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జాకీర్ దంపతులను మంత్రి దంపతులు అభినందించారు.

# ఘనంగా అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ... "3వ వార్షికోత్సవ"... వేడుకలు..!!

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్10 జన సముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని, ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ మూడవ వార్షికోత్సవ వేడుకలు డైరెక్టర్ అనుదీప్ మరియు వారి సతీమణి సీఈవో ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. .ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథులుగా గా రైల్వేకోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, మోటివేషన్ స్పీకర్ జెసి బాబు, విక్టరీ స్కూల్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ లత, సర్పంచులు హరికృష్ణ రెడ్డి, రామకృష్ణ,మాజీ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ, వైసిపి నగర అధ్యక్షులు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర లు హాజరయ్యారు. అకాడమీ 3వ వార్షికోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటగా అకాడమీ విద్యార్థినిలు భరతనాట్యం ప్రదర్శించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశిష్ట అతిథులకు అకాడమీ డైరెక్టర్ అనుదీప్, సీఈవో ప్రమీల గార్ల




చేతుల మీదుగా శాలువాతో సన్మానిచ్చి అకాడమీ జ్ఞాపికను అందజేశారు. సన్మాన కార్యక్రమం అనంతరం వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణలో అగ్రగామిగా నిలిచిన అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ సంస్థ మరింత గొప్పగా ఎదగాలని అనేక మందికి స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ద్వారా ఉన్నత అవకాశాలు పొందాలంటే ఆంగ్లం నేర్చుకోవడం ఎంతో ముఖ్యమని కావున రైల్వేకోడూరు ప్రజలకు దగ్గరగా మన అనుదీప్ అకాడమీ అందుబాటులో ఉందని ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఇంగ్లీషులో చక్కగా మాట్లాడాలన్నా చక్కగా రాయాలన్న ఈ అకాడమీ శిక్షణ ఇస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఏఈడిఏ అకాడమీ భవిష్యత్తులో మరింత ఎత్తు ఎదగాలని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన అన్నారు. ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ అకాడమీలో చాలామంది విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడం చాలా ఆనందంగా ఉందని అంతేకాకుండా ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులు బయట దేశాలలో చదువుకోవాలంటే స్పోకెన్ ఇంగ్లీష్ ఎంతో అవసరమని ఆయన అన్నారు. డి ఆర్ యు సి సి సభ్యులు భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా ఉన్నతమైన చదువులు చదవాలన్న బయట రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అక్కడ ఖచ్చితంగా ఇంగ్లీష్ ముఖ్యంగా అవసరం పడుతుందని ఇలా చిన్న వయసు నుండే స్పోకెన్ ఇంగ్లీష్ ఇంగ్లీష్ నేర్చుకుంటే బాగుంటుందని అంతేకాకుండా రైల్వే కోడూరులో ఇటువంటి అకాడమీ ఏర్పాటు చేసిన ఏఈడిఏ అకాడమీ డైరెక్టర్ అనుదీప్, సీఈవో ప్రమీల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎక్స్ యానిమేషన్ అకాడమీ డైరెక్టర్ మణికంఠ, వైసిపి నాయకులు గల్లా శ్రీను,అనుదీప్ ఇంగ్లీష్ డ్రీమర్ అకాడమీ బృందం మరియు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన బోర్ ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





- **ప్రజల నీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది... మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 11**

రాయచోటి నియోజకవర్గంలోని గున్నికుంట్ల మాలపల్లె గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోర్ వేయించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "ప్రతి గ్రామానికీ తాగునీటి సౌకర్యం కల్పించడం మా ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యం. ప్రజల అవసరాలను గుర్తించి, తక్షణమే స్పందిస్తున్నాం" అని తెలిపారు. నూతన బోర్ ప్రారంభం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదంలో కుమారుడ్ని కోల్పోయిన ఖాదరున్ పరామర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .



- **నవాజ్ జ్ఞాపకార్థంగా, రాయచోటిలో జ్యూస్ మిషన్ ఏర్పాటు**

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 11**

రాయచోటిలో ఇటీవల జరిగిన దురదృష్టకర రోడ్డుప్రమాదంలో మృతిచెందిన ఖాదర్ కుమారుడు నవాజ్ ఇంటికి రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వ్యక్తిగతంగా వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నవాజ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని మంత్రి వ్యక్తం చేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం నవాజ్ జ్ఞాపకార్థంగా, రాయచోటి ప్రాంతంలో "నవాజ్ జ్యూస్ మిషన్" ను ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.

# పట్టా భూమిని గ్రామకంఠం భూమిగా మార్చడం రాజ్యాంగ విరుద్ధం.

- **పాడేరు తాసిల్దారుని బదిలీ చేయాలి ఆదివాసి జేఏసీ.**
- **ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 11**

.అల్లూరి సీతారామరాజు జిల్లాపాడేరు మండలంవంట్ల మామిడి గ్రామపంచాయతీవంట్ల మామిడి గ్రామంలో ప్రభుత్వ రెవెన్యూ అధికారులు ఎటువంటి నోటీసులు జారీ చేయకుండానే,దౌర్జన్యంగా పట్టా భూమిలోకి ప్రవేశించి పట్టా భూమినే గ్రామకంఠం భూమిగా సృష్టిస్తున్న రెవెన్యూ అధికారులు,సర్వే అధికారులు,పంచాయితీ సెక్రెటరీ??? వారు వివరాల్లోకి వెళితే పాడేరు మండలం వంట్లమామిడి పంచాయితీ వంట్ల మామిడి గ్రామంలో రోజురోజుకు భూ కబ్జాలు అధికారుల సమక్షంలోనే జరుగుతుంది.పట్టాదారుడు అడిగిన ప్రశ్నలకు సర్వే కొలతలు కొలిచే ముందు ఎఫ్ లైన్ కట్టాలి. ఎఫ్ లైన్ కట్టిన తర్వాతనే పట్టా దారునికి మరియు సరిహద్దుదారులకు రెవిన్యూ అధికారులు నోటీసులు ఇవ్వాలి, సర్వే మ్యాప్ తో,అడంగల్ రికార్డులతో సర్వే స్థలమునకు



హాజరు కావాలి.గత పూర్వం నుండి ప్రభుత్వ బిల్డింగులు ఉన్నవి అవి ఏ సర్వే నెంబర్లో ఉన్నవని అడగగా దానికి రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు సమాధానం చెప్పలేదు.ముఖ్యముగా పాడేరు స్థానిక తాసిల్దార్ వంజంగి త్రినాథ్ రావు విధుల్లో ఉండి కూడా పట్టాదారులకు నోటీసులు జారీ చేయడం లేదు.ఈ భూమి విషయంపై చాలా సార్లు ఫిర్యాదులు పాడేరు తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లిన నేటికీ పరిష్కారం కాలేదు.ఇచ్చిన దరఖాస్తులన్నీ బుట్టదాకలే అవుతున్నాయి.కావున తక్షణమే స్థానిక తహసిల్దార్ ను బదిలీచేయాలి.ఒక పట్టా భూమిని గ్రామకంఠం భూమిగా ఎలా సృష్టిస్తారు?ఈ ప్రశ్నకు పాడేరు తాసిల్దార్ సమాధానం చెప్పాలి.స్థానిక తాసిల్దార్ వంజంగి త్రినాథ్ రావు విధుల్లో ఉన్నప్పుడే పాడేరు మండలంలో భూ వివాదాలు ఎక్కువవుతున్నాయి.నిన్నటి రోజు అనగా సోమవారం నాడు వంట్లమామిడి దేగల అప్పారావు పట్టా భూమినే పక్క ప్లాన్ తో గ్రామకంఠం భూమిగా మార్చేసిన తాసిల్దార్,సర్వేయర్ డిపార్ట్మెంట్ వారు,డివిజన్ సర్వేయర్ గాసాడ వెంకటరావు కొలతలు దగ్గరుండి కొలిపించి పట్టా భూమిలో సిమెంట్ పోల్స్ సరిహద్దులు దాటి వేయటం జరిగింది.ఇది ఎక్కడ న్యాయం? భూమి పట్టాదారులు బోరుమని విలపిస్తున్న వారిని పట్టించుకోకుండా పట్టాదారు భూమి కబ్జా చేసి ఒక గ్రామకంఠం భూమిగా సృష్టించటంతో ఇదే విషయంపై వెంటనే అల్లూరి జిల్లా మెజిస్ట్రేట్ జిల్లా కలెక్టర్ పాడేరు వారికి ఫిర్యాదు చేశారు.కానీ పట్టాదారులకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు.ఇదే విషయంపై వాట్సాప్ గ్రూపులో యూట్యూబ్లో ప్రచారం జరుగుతున్న సంబంధిత ఉన్నత అధికారులు స్పందించకపోవడం చాలా దారుణం అన్నారు.పట్టాభూమిని గ్రామకంఠం భూమిగా మార్చడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.పట్టా భూమిని గ్రామ కంఠం భూమిగా మార్చిన రెవెన్యూ అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి పట్టాదారునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కారంపూడి టూ టౌన్ సెంటర్లో టౌన్ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలోఘనంగా నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు



- **పుట్టినరోజు వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి దాదాపు 200 మంది పిల్లలకి బుక్స్ పెన్నులు మరియు పులిహోర పంపిణీ చేసిన కూటమి నాయకులు**

**జనసముద్రం న్యూస్ కారంపూడి (బ్యూరో) జూన్ 11.**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ 65 పుట్టినరోజు సందర్భంగా కారంపూడి పట్టణంలో ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో పుట్టినరోజు ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ మరియు మండల పరిధిలోని కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరు పుల్లయ్య మాట్లాడుతూ రాజకీయ జీవితంలోనూ. సినీ జీవితం లోను తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని ఓటమిరుగని అలసిపోని ఎవరికి తలవంచని ఎప్పటికీ బాల నటుడిగా అన్నట్టుగా అనిపించే నందమూరి బాలకృష్ణ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామంటూ కేక్ కట్ చేశారు అనంతరం దాదాపు 200 మంది పిల్లలకి బుక్స్ పెన్నులు అందజేసి పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోళ్ళ సురేష్ చప్పిడి రాము. మునుగోడు సత్యం మహిళా అధ్యక్షురాలు కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి. కారంపూడి సర్పంచి సరస్వతి బాయి. బాలు నాయక్. మస్తాన్ జానీ. ఎస్పీఆర్ కృష్ణ ఇండ్ల శీను నాగేటి హనుమయ్య సాగినబోయిన నాగరాజు రాజధాని శీనుమరియు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు

- **సబ్సిడీతో రైతులకు నాణ్యమైన విత్తనకాయలు పంపిణీ**
- **జూన్ 21 రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ**
- **ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం.**
- **పెడపల్లి లో విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవితా ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి**

**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, జూన్ 11:-**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నారని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. పుట్టపర్తి మండలంలోని పెడపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో కలిసి మంత్రి సవితా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు అందిస్తోందని తెలిపారు.ఇది రైతు మేలు కోరే మంచి ప్రభుత్వమన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 నుంచి అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కింద 7000 కేంద్రం ఇచ్చే 2000 కలిపి






మొత్తం రూ .9000 డబ్బులు జమ చేస్తోందని తెలిపారు.ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పోలవరం రాజధాని నిర్మాణంతోపాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని రైతు సంక్షేమ ప్రభుత్వంగా అభివర్ణించారు. గత వైసిపి పాలనలో రైతు సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఎస్సీ , ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీ తో డ్రిప్పు ,స్ప్రింకర్లు అందించిన విషయాన్ని గుర్తు చేశారు.2014 నుంచి 19 వరకు అప్పటి టిడిపి ప్రభుత్వం హయాంలో సుమారు 1400 కోట్లు రైతుల వ్యవసాయ పరికరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో రైతాంగం సమస్యలపై తక్షణం స్పందించి అన్ని విధాలుగా ఈ ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని తెలిపారు. వ్యవసాయంలో కూడా డ్రోన్ టెక్నాలజీతో రైతులకు ఖర్చు తగ్గించి ఆదాయాన్ని చేకూర్చే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓటమి ప్రభుత్వం రైతుల ముందుకు తీసుకొచ్చిందని తెలిపారు ప్రతి ఒక్కరూ నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు.జిల్లాలో 14 వేల ఎకరాల్లో పంటలు చేసుకున్న రైతులు వ్యవసాయ పరికరాలు డ్రిప్ ఇరిగేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే అందులో సుమారు 12 ఎకరాలల్లో డ్రిప్పు ,స్ప్రింకర్లు ను ప్రభుత్వం అందించిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు.ఇది మంచి ప్రభుత్వమని రైతు సంక్షేమ ప్రభుత్వం అని అభివర్ణించారు.రైతులు ఈ ప్రభుత్వాన్ని ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుని ప్రభుత్వం అందించే వ్యవసాయ రాయితీ పథకాలను సద్వినియం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అనంతరం రైతులకు విత్తన వేరుశనక్కాయల బస్తాలను మంత్రి సవితతో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గోదాము లో నిల్వ ఉంచిన విత్తన వేరుశనగ కాయల బస్తాల్లో ఉన్న కాయల నాణ్యతను పరిశీలించారు. ఇతన కాయలు నాణ్యంగా ఉంటేనే రైతులకు అందించాలని లేదంటే వాటిని వెనక్కి తిప్పి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు సుబ్బరాయుడు,ఆర్డీవో సువర్ణ,టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ,పుట్టపర్తి మండల కన్వీనర్ విజయ్ కుమార్,మాజీ జెడ్పిటిసి శ్రీరాం నాయక్ మండల మాజీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మయ్య, రాష్ట్ర డైరెక్టర్లు కేశవయ్య ,సోమశేఖర్,స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు,రైతులు వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 11**



బాల్య వివాహాల అవగాహన కార్యక్రమం మంగళవారం లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట గ్రామ పంచాయతీ మరియు దప్పేపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది బాల్య వివాహాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ.. 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరాలు లోపు అబ్బాయికి వివాహం జరిగితే బాల్య వివాహము అంటారని ఈ బాల్య వివాహం వల్ల పిల్లలు ఆర్థికంగా సామాజికంగా, శారీరకంగా, మానసికంగా, విద్య పరంగా ఇలా చాలా సమస్యలు ఎదుర్కొంటారని అంతేకాక ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే ఒక లక్షల రూపాయలు జరిమానా రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని వివరించి మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా ప్రభుత్వ అధికారులకు కి తెలియపరచాలని తెలిపారు. కొవ్వొత్తులతో మహిళలంతా కలిసి మానవహారం నిర్వహించారు. అనంతరం అందరిచేత బాల్య వివాలకు విరుద్ధంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ మని కుమారి, కోనంపేట మహిళా పోలీస్ రజిక అంజుమ్ మరియు కిశోర బాలికలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలను కేటాయిస్తాం

- **ఎమ్మెల్యే చదలవాడ**
- **స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ, ఆర్డిఓ మధులత**

**జనసముద్రం న్యూస్ నరసరావుపేట (బ్యూరో) జూన్ 11.**



నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలను అందిస్తామని, దానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. మంగళవారం పట్టణంలో 5వ వార్డు, రొంపిచర్ల మండల పరిధిలోని గోగులపాడు, నరసరావుపేట మండలంలోని ఇక్కుర్తి గ్రామాలలోని లేఔట్లను ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబుతో పాటు ఆర్డీవో మధులత, రొంపిచర్ల తహసిల్దార్ బండి నిర్మల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో గత ప్రభుత్వం కేటాయించిన లేఅవుట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇళ్ల స్థలాల విషయమై ఇటీవల శాసనసభ్యులు అరవిందబాబు, ఆర్డీవోను కలిసి ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడిని, సమస్యలను వివరించారు. గత ప్రభుత్వం ఈ లేఔట్లను వారి అనుయాయులకు, అనర్హులకు, అడ్డదిడ్డంగా పంపిణీ చేసిందని తెలిపారు. ఇక్కుర్రు పరిధిలో మున్సిపాలిటీకి కేటాయించిన లేఔట్ లో 26 ఎకరాల్లో 1205 ప్లాట్లు, గోగులపాడు గ్రామంలో 7.63 ఎకరాలను 280 ప్లాట్లు ఏర్పాటు చేశారు. వీటన్నిటిపై అరవిందబాబు, అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు సర్వజనులపై ఉండాలి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూన్.11.

గుడివాడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా....స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లోపాల్గొని.పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యేరాము అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ,కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కరుణాకటాక్షాలు సర్వ జనులపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. గుడివాడ పట్టణం జగన్నాధపురంలో వేంచేసియున్న శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాలుఅత్యంతవైభవంగాజరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన స్వామివారి కల్యాణ మహోత్సవాల్లో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ముందుగాదేవస్థానంలో స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం మండపంలో జరుగుతున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.... స్వామివారికి దేవస్థానం



తరుపున కళ్యాణ పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారి కల్యాణ వేడుకల్లో భక్తులతో కలిసి, ఎమ్మెల్యే రాము భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు .ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే రాముకు వేద ఆశీర్వచనాలు, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందచేశారు.

కన్నుల పండుగగా జరుగుతున్న శ్రీవారి కల్యాణ మహోత్సవాల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ప్రసిద్ధిగాంచిన గుడివాడలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తాను అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కందుల గోపాలరావు, సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,లింగంచిట్టిబాబు,పెన్నేరు విశ్వనాధ్, నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు, పట్టపు చిన్న, 32 వార్డ్ నాయకులు చందు శ్రీనివాసరావు, మొగులూరి శివరామకృష్ణ, గొర్ల నరేంద్ర, బొడ్డు కిషోర్ రెడ్డి, గొర్ల పాండురంగారావు, వగలూరి ప్రసాద్,ముట్టే వెంకటేశ్వరరావు పెద్ద సంఖ్యలో భక్తులు, పలు ధార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 11:

ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందిఅడాప్ట్ ఎ విలెజ్ గ్లోబల్ ఫౌండేషన్ - అమెరికా. ఫౌండర్ చైర్మన్ భూపతీ రాజు పడేంటి వారి సహకారం తో ఉచిత ఐ క్యాంపు కడప జిల్లా,ఒంటిమిట్టమండలం, రాచపల్లి గ్రామంలోజిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణములో తిరుపతి లోని ప్రముఖ వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే 155 మందికి కంటి పరీక్షలు చేశారు.వీరిలో 29 మందికి శుక్లాలు ఆపరేషన్ కీ ఎంపిక అయినారు 30 మందికి అద్దాలు కు ఎంపిక చేసారు, అపరేషన్, అద్దాలు ఉచితముగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లా, కడప జిల్లా ఇంచార్జ్ మరియు శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు, మాట్లాడుతూ “



సర్వేంద్రియనామ్ నయనం ప్రదానం “అన్ని అవయలకల్లా కన్ను ముఖ్యమని కంటి చూపు లేక ప్రతి ఒక్కరు బాధపడగూడదని వారికి కంటి చూపు కల్పించాలని గొప్ప ఉద్దేశంతో ఫౌండేషన్లై తరపున ఉచితవైద్యశిబిరములునిర్వహించడం జరిగిందన్నారు . ఈ కార్య క్రమములో లై షన్ ఆఫీసర్స్ ఆర్లగడ్డ



అంజనరాజు,సంగరాజుశివరామరాజు,కోనేటిరవి రాజు,ఒంటిమిట్టమండలబిజెపి అధ్యక్షుడు రుద్రరాజు బానుప్రకాశరాజు మరియు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ వెంకటేష్, టెక్నీషియన్స్ గిరిప్రసాద్, మంజునాథ్మరియుగ్రామ పెద్దలురాధాకృష్ణమరాజు, శివరాజు, మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు

# అమరావతిని వేశ్యల రాజధానని తీవ్ర వ్యాఖ్యలు చేసిన కొమ్మినేని శ్రీనివాస రావును కఠినంగా శిక్షించాలి

- అమరావతిని వేశ్యల రాజధానిగా చిత్రించడంపై సాక్షి పత్రికపై మహిళలు తీవ్ర ఆగ్రహం
- సాక్షి పేపర్ ను వెంటనే మూసివేయాలి
- రాయచోటి పట్టణంలో సాక్షి పేపర్ కు నిప్పంటించిన మహిళలులి

రాయచోటి, జనసముద్రం న్యూస్ జూన్ 11:

అమరావతిని వేశ్యల రాజధానని తీవ్ర వ్యాఖ్యలు చేసిన కొమ్మినేని శ్రీనివాస రావును కఠినంగా శిక్షించి, సాక్షి పేపర్ ను వెంటనే మూసివేయాలని రాయచోటి పట్టణంలోని పలువురు మహిళలు, మహిళా సంఘాలు మంగళవారం మంత్రివర్యులు కార్యాలయం నందు తీవ్ర ఆందోళన చేశారు.

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్ల రూపాయలు వెచ్చించి దేశంలోనే అమరావతిని ఆదర్శ రాజధానిగా నిర్మిస్తుంటే నవ్యాంధ్ర రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అని జగన్ చానల్లో తీవ్ర వ్యాఖ్యలు చేసిన యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే సాక్షి పేపర్ మూసివేయాలని పట్టణంలోని





పలువురు మహిళలు, మహిళా సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఒక విజన్ గల వ్యక్తి ఆని అలాంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు చేసినట్లయితే ఊరుకునేది లేదని మహిళలు సాక్షి ఛానల్ కు వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళలు... మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలి సాక్షి మీడియాను రద్దు చేయాలని ప్లే కార్డులు చేత పట్టుకొని తీవ్ర



ఆందోళనకు దిగారు.

సాక్షి పేపర్ ను కాళ్లతో తన్ని... ముక్కలు ముక్కలుగా చించి.... నిప్పు అంటించారు. కొంతమంది అదేపనిగా పని గట్టుకొని సాక్షి మీడియా వారు మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదనిఇకనైనాఅలాంటిదూషణలనుమానుకోవాలని లేకపోతే మహిళల చేతిలో చెప్పు దెబ్బలు తినడం తప్పవనివారుసాక్షి యాజమాన్యాన్ని హెచ్చరించారు.

# కారంపూడి టౌన్ సెంటర్లో టౌన్ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలోఘనంగా జరిగిన నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు పుట్టినరోజు వేడుకలో భాగంగా కేక్ కట్ చేసి దాదాపు 200 మంది పిల్లలకి బుక్స్ పెన్నులు మరియు పులిహొర పంపిణీ చేసిన కూటమి నాయకులు





జనసముద్రంన్యూస్, జూన్ 11, కారంపూడి:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ 65 పుట్టినరోజు సందర్భంగా కారంపూడి పట్టణంలో ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో పుట్టినరోజు ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ మరియు మండల పరిధిలోని కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా సీనియర్ నాయకులు రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరు పుల్లయ్య మాట్లాడుతూ రాజకీయ జీవితంలోనూ. సినీ జీవితం లోను తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని ఓటమిరుగని అలసిపోని ఎవరికి తలవంచని ఎప్పటికీ బాల నటుడిగా అన్నట్టుగా అనిపించే నందమూరి బాలకృష్ణ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామంటూ కేక్ కట్ చేశారు అనంతరం దాదాపు 200 మంది పిల్లలకి బుక్స్ పెన్నులు అందజేసి పులిహోర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోళ్ళ సురేష్ చప్పిడి రాము. మునుగోడు సత్యం మహిళా అధ్యక్షురాలు కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి. కారంపూడి సర్పంచి సరస్వతి బాయి. బాలు నాయక్. మస్తాన్ జానీ. ఎస్పీఆర్ కృష్ణ ఇండ్ల శీను నాగేటి హనుమయ్య సాగినబోయిన నాగరాజు రాజధాని శీనుమరియుతదితరకూటమినాయకులుపాల్గొన్నారు.

# శ్రీ సిల్మాన్ స్కూల్ లో యోగ శిక్షణ

జనసముద్రం న్యూస్ నరసరావుపేట (బ్యూరో ) జూన్ 11,

అంతర్జాతీయయోగ దినోత్సవాన్ని పురస్కారించుకొని మంగళవారం స్థానిక నిమ్మతోట శ్రీ సిల్మాన్ మెమోరియల్ ఎలిమెంటరీ స్కూల్ లో యోగా శిక్షణ శిబిరం నిర్వహించినట్లు పల్నాడు జిల్లా టిడిపి నాయకులు నార్ల మారుతిబాబు తెలిపారు. ఈ సందర్భంగా యోగా గురూజీ కొత్త పెద్దన్న, వార్డులోని మహిళలకు, యువతకు, చిన్నారులకు యోగ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్ఎన్ఎస్ జానీ, బిసి సెల్ నాయకులు కోలా సంజీవరావు, వేముల అంకారావు, దమ్మటి శ్రీనివాసరావు, ఎటిఎం మంజూర్ వలి, నార్ల చైతన్య మహాదేవ్, సన్నెబోయిన వీరాంజనేయలు, గర్నేపూడి ఝాన్సీ రాణి, నార్ల కిరణ్ మహాదేవ్, గుంజి సామ్రాజ్యం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి వర్క్ షాపును సద్వినియోగపర్చుకోవాలి:-ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) జూన్ 11.



యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సీడ్ -ఏపీ, స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో బుధవారం మాచర్లలో ఏర్పాటు చేయనున్న వర్క్ షాపును సద్వినియోగపర్చుకోవాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. స్థానిక నెహ్రూనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలు నుంచి ప్రారంభమయ్యే వర్క్ షాపు నందు వ్యవసాయం, ఉద్యానవన, పరిశ్రమలు, పశుసంవర్ధక రంగాల్లో పరిశ్రమలను స్థాపించుటకు గల సాధ్యాసాధ్యాలు, పెట్టుబడులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సబ్సిడిలు, బ్యాంకు రుణాలు వంటి అనేక అంశాలపై నిపుణులు అవగాహనపరచడంతో పాటు తగిన సలహాలు, సూచనలు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. కావున ఇటువంటి వర్క్ షాపు ఔత్సాహికులకు ఎంతగానో ఉపయోగపడుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలి..! - ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) జూన్ 11.

కూటమి ఘన విజయం సాధించి.., ఏడాది పాలనలో మాచర్ల నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా సాగిన లక్ష్యాన్ని చాటి చెప్పేలా నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 12, గురువారం ఉదయం 9.30 నిమిషాలకు స్థానిక శ్రీశైలం రోడ్డులోని పెద్ద ఆంజనేయస్వామి వారి దేవస్థానం వద్ద నుంచి పార్క్ సెంటర్ వరకు సాగనున్న భారీ ర్యాలీకి నియోజకవర్గంలోని అన్నీ మండలాలు నుంచి కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నందమూరి బాలకృష్ణ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన: చిరుమామిళ్ల మధు బాబు.



జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) జూన్ 11.

వెండి తెర కథానాయకుడు , హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, బసవ తారక క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్ కి కోట్లాది అభిమానుల తరపున నందమూరి బాలకృష్ణ కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరుమామిళ్ల మధుబాబు శుభాకాంక్షలు తెలిపారు.

# హోటళ్లు, రెస్టారెంట్లలో ఉచితంగా స్వచ్ఛమైన మంచి నీళ్లు ఇవ్వాలి -జేసీ ని కలిసిన ఏపీ సిఆర్పిఓ ప్రతినిధులు



జనసముద్రం న్యూస్,జూన్ 11. నరసరావుపేట (బ్యూరో)

పల్నాడు జిల్లాలోని స్వీట్స్ షాపులు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హెూటళ్లు, మరియు రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, శుభ్రత, మరియు చట్ట విధుల పాటింపు లోపాలపై ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పిల్లి యజ్ఞనారాయణ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కట్టెపోగు కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగెండ్ల వెంకటేశ్వర్లు మంగళవారం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. స్వీట్స్ మరియు చిరుతిండి పాకెట్లపై తయారీ తేదీ, గడువు ముగింపు తేదీలు పొందుపరచకుండా, లేదా గడువు ముగిసిన తేదీలను తొలగించి విక్రయిస్తున్నట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో రంగులు,రసాయనాలు,టేస్టింగ్సాల్ట్లనుఉపయోగించడం తోపాటు, నిల్వ చేసిన మాంసాన్ని వినియోగిస్తున్నారని, అనుమతి లేకుండా వాటర్ ప్లాంట్లను నడుపుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.అదేవిధంగా హెూటళ్లు మరియు రెస్టారెంట్లలో ఉచితంగా శుభ్రమైన తాగునీరు అందించాల్సి ఉండగా, ఈ నిబంధనను పాటించకుండా, వినియోగదారులను బలవంతంగా నీటి బాటిళ్లు కొనుగోలు చేయించి లాభాలు ఆర్జిస్తున్నారని తెలిపారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తుండటం వల్ల గ్యాస్ సరఫరాపై ప్రభావం పడుతోందని ఫిర్యాదులో వివరించారు. వినతిపత్రంస్వీకరించినజాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, హోటళ్లు, రెస్టారెంట్లలో స్వచ్ఛమైన తాగునీరు ఉచితంగాఅందించేలాచర్యలు తీసుకుంటామని, అనుమతిలేని మినరల్ వాటర్ ప్లాంట్లను గుర్తించి వాటిపై కూడా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

# ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి. సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా.

జనసముద్రం న్యూస్,పిడుగురాళ్ల (బ్యూరో) జూన్ 11.

ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పిడుగురాళ్ల పట్నంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ పర్వతనేని శ్రీధర్ కి అందజేశారు.

సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తె లగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అమలు చేయాలని కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో చర్చలు జరిపి వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఏండ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, పండుగ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితరు డిమాండ్లు వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర



వ్యాప్తంగా దశల వారిగా ఉద్యమం చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కాంద్రగుంట రాజు,కోపూరు విజయ్, రమేష్, గద్దె శ్రీను, వెంకయ్య , వేముల శ్రీనివాసరావు మధు, రవికుమార్ ,కొండలు, గుంటి నాగేశ్వరరావు ,కంప సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# మానవ సేవే మాధవసేవ మూర్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



జనసముద్రం న్యూస్ మాచర్ల (బ్యూరో) జూన్ 11.

నీతి నిజాయితీకి నిలువెత్తు రూపం , సినీ కళా మాత ముద్దుబిడ్డ నందమూరి బాలకృష్ణ , బసవ తారక క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్ వ్యవహరిస్తూ ఎంతోమందికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

## మాజీ మండలాధ్యక్షులు మడితాటి రాజారెడ్డి ని పరామర్శించిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శ సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 11**

రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలని వాస్తవ్యులు లిమాజీ మండలాధ్యక్షులు తెలుగుదేశం నాయకులు మడితాటి రాజారెడ్డి స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొంది ఇంటిదగ్గర వున్న విషయం తెలిసి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వారి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చెప్పి పరామర్శించారు.

## నల్లమాడలో ఘనంగా పద్మభూషణ బాలకృష్ణ జన్మదిన వేడుకలు

### జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి



**నల్లమాడ,జన సముద్రం న్యూస్,జూన్ 11:**

నల్లమాడ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు.కేక్ కట్ చేసి తెలుగుదేశం నాయకులు పల్లె రఘునాథ రెడ్డికి తినిపించారు.పుట్టపర్తి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ బాలయ్య మంచిమనసున్నమహానేతనిసేవకుడిగా మానవతావాదిగా, రాజకీయ నాయకుడిగా కొనసాగుతూ తెలుగు సినీ చరిత్రలో కథానాయకుడిగా 50 ఏళ్లకు పైగా నటుడిగా కొనసాగుతూ తనదైన ముద్ర వేసుకున్న నాయకుడని హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బాలయ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సలాం ఖాన్,కొట్లో మంజూ రెడ్డి, గన్ రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి, వై నరసింహులు,మైలే రామచంద్ర,శివ ప్రసాద్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,కె బి మంజునాథ్ రెడ్డి,డి హనుమంత్ రెడ్డి,పుట్ల రవీంద్ర, మణి కుమారి,మధుసూదన్ రెడ్డి,అరవింద్ బాబు,ఎం రవికుమార్,పాపారాయుడు, అశ్వక్ ఖాన్,సి అశోక్ కుమార్,అక్కులప్పనాయక్,పి ప్రతాప్,రామప్ప,పొరకల అభి,కేశవరెడ్డి,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి లో కిషోరి వికాసం కార్యక్రమం

### బాల్య వివాహాలపై అవగాహన సదస్సు





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 11**

లక్కిరెడ్డి పల్లె ప్రాజెక్టులో బాలసదనం నందు సిడిపిఓ పద్మావతం ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ మాట్లాడుతూ కిషోరి వికాసం కార్యక్రమం చిన్నపిల్లలు వయసుకు తగ్గట్టు ఎదుగుదల, పిల్లలు తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలు, పిల్లలు ఏ వయసులో ఎలాంటి ఆహారాలు తీసుకోవాలి అనే అంశం పైన వివరించారు గర్భవతులు పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు బాల్యవివాహాలు చేసుకుంటే ఆడపిల్లల శరీరంలో వచ్చే మార్పుల గురించి తెలియజేశారు శరీర ఎదుగుదలచే జరగకముందే పెళ్లిళ్లు చేసుకుంటే ప్రసవ సమయంలో ఒక్కొక్కసారి తల్లి చనిపోయే ప్రమాదం కూడా ఉందని తెలియజేశారు

అందువలన దయవుంచి బాల్యవివాహాలు చేయకూడదు ఎక్కడైనా జరుగుతుంటే మా దృష్టికి గాని లేదా పోలీసుల దృష్టికి కానీ వందకు డయల్ చేసి తెలియజేయాలి అని చెప్పారు అలాగే చిన్నపిల్లలు ఉంటే అంగన్వాడీలో చేర్చాలని అంగన్వాడీ పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు చిన్నపిల్లలకు వేషధారణలు వేసి గ్రాడ్యుయేషన్ రోజు కూడా జరిపించడం జరిగినది పిల్లలు వారి తల్లిదండ్రుల చేత మేము బాల్యవివాహాలు చేయము, చేసుకోము, చేయించము అని ప్రతిజ్ఞ కూడా చేయించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ, సూపర్వైజర్స్దాద్‌బి,లక్ష్మీ,అంగన్వాడీవర్కర్లుసుకుమారి, శారద, షహీన్, సచివాలయం సిబ్బంది, పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య ఎన్ఎంఎస్ మున్సిపల్ కార్మికులు జీతాలు వెంటనే ఇవ్వాలని కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన టిఆర్ఎస్ నాయకులు



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి పురపాలక సంఘంలో పనిచేయుచున్న ఎన్.ఎం.ఆర్.ఎస్ మరియు ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు, నీటి సరఫరా కార్మికులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు ఇతర సిబ్బంది యొక్క మార్చి 2025 మాసమునకు సంబంధించిన వేతనాల విషయమై శ్రీ అబోతుల కిరణ్ కుమార్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గతంలో జిల్లా కలెక్టర్ గారిని కలవగా, వారు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయం వారికి గుర్తు చేస్తూ, నేటికి కూడా సదరు వేతనాలు సదర్ కార్మికులకు జమ కాలేదని తెలియజేయగా, ఇట్టి విషయమై ఆర్థిక శాఖ వారికి తెలియజేయడం జరిగిందని మరియు ఇట్టి పని కూడ పురోగతిలో కూడా కలదని వీలైనంత త్వరలో వారికి వేతనాలు జమ చేయబడుతాయని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోమాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎన్నబోయిన ఆంజనేయులు రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని సత్కరించిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



**ఖానాపూర్ నియోజకవర్గం**
**జనసముద్రం న్యూస్ జూన్ 11**

కాంగ్రెస్టిపిసిసిరాష్ట్రప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేలు ను హైదరాబాద్ లోని ప్రజా భవనంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు సీతక్క మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రన్న ధ్యేయం

- రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలు పంపిణీ
- గత పాలనలో రైతు సంక్షేమాన్ని వైసిపి పూర్తిగా గాలికి వదిలేసింది
- విత్తన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి





**అమడగూరు,జన సముద్రం న్యూస్,జూన్ 11:**

రైతులసంక్షేమమేముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.

పుట్టపర్తి నియోజక వర్గంలోని నల్లమాడ,ఓడి చెరువు, అమడగూరుమండలాల్లోవ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ఏర్పాటుచేసిన వేరుశన కాయల పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు.రైతులకు సకాలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తన వేరుశెనక్కాయలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతు సంక్షేమాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తోందని పేర్కొన్నారు

ఇలాంటిమంచిప్రభుత్వాన్నిప్రజలుగుర్తుపెట్టుకోవాలని కోరారు. ఒక్కొక్క రైతుకు 40 శాతం రాయితీతో ఒక పాస్ పుస్తకానికి మూడు బస్తాల చొప్పున వేరుశనగ విత్తన కాయలను అందిస్తోందని తెలిపారు.ప్రతి రైతు విత్తన వేరుశనక్కాయలు పొంది సకాలంలో పంటలు సాగు చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రైతాంగానికి సూచించారు.ఒక 30కిలోల బస్తా ప్రభుత్వ రాయితీ 40 శాతం పోను 16 74 రూపాయలు చెల్లించి గరిష్ఠంగా మూడు బస్తాలనుపొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్థానిక ఆయా మండలాల కన్వీనర్లు మైలే శంకర్,శెట్టివారి జయ చంద్ర,గోపాల్ రెడ్డి స్థానిక రైతులు,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి : బికేఎంయు డిమాండ్





**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి**
**జూన్ 11 ద్వారకాతిరుమల**

వ్యవసాయ కార్మికులకు కేంద్రం సమగ్ర చట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ద్వారకాతిరుమల తాహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ మహాలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ ధర్నా ఉద్దేశించి బికేఎంయు ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాలయేసు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని దేశ వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం అన్ని తాహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని దినాలు కల్పించి రోజుకు కనీస వేతనం 700 రూపాయలు ఇవ్వాలని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదలకు మూడు సెంట్లు స్థలం ఇచ్చి ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా అమలు చేయాలని, కేరళ రాష్ట్రం వలె గ్రామీణ వ్యవసాయ కార్మికులకు సమగ్ర ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలన్నారు. అలాగే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బికేఎంయు నాయకులు యడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం, గుదే ఆశీర్వాదం, యడ్లపల్లి శ్రీనివాసరావు, నల్లంటి భద్రమ్మ, కొప్పుల రామకృష్ణ, యు.దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోండి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జూన్ 11:-**

మదనపల్లె ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక సబ్ కలెక్టర్ గారు లేనందున, ఏవో గారికి గారికి బహుజన్ యువసేన బీవైస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది అనంతరం బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూమదనపల్లెలో పారిశ్రామిక అభివృద్ధి కోసం 36 ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పడింది ఎమ్మెల్యేల్ హాస్పిటల్, బీటీ కళాశాల ఆరోగ్యవరం వగైరా సంస్థలతో మదనపల్లె ప్రపంచ పట్టణంలో శ్రేష్టమైన స్థానం సంపాదించుకున్నదని దీంతోపాటు మదనపల్లె విస్తారమైన సాగు భూములు పంటలు వ్యవసాయారిత పరిశ్రమలకు ఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్ఉపయోగపడుతుందని,అసంఘటితరంగంలోని పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు ఈ ఎస్టేట్ ఉపాధి కల్పిస్తుందని నేతలు జనాలు ఆశించారని, పక్కా లెక్కల తో ఈ ఎస్టేట్లో పరిశ్రమలు పెట్టే వారికి తక్కువ ధరలకు అప్పట్లో భూములు ఇవ్వడం జరిగిందని ఈ ఎస్టేట్లో పరిశ్రమలు మొదలైతే వాటి ద్వారా మదనపల్లి మరో బొంబాయి అవుతుందని అంచనాలు వేశారని అదే క్రమంలో చాలామందికి 36 ఎకరాల్లోని ఎస్టేట్లో కొంత కొంత భూమిని ప్రభుత్వం కేటాయించడం జరిగిందని,అక్కడ ఏర్పాటు చేసే సంస్థలు అన్నిటికీ ప్రభుత్వం భారీ సబ్సిడీలు లోన్లు ఇవ్వడం జరిగింది, వీరికి లైసెన్స్ లు పర్మిట్లు క్షణాల్లో ఇచ్చేస్తారు ఇదంతా కూడా ఈ ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధి ఉపాధి అవకాశాలు మెరుగుదల లక్ష్యాలతో ప్రభుత్వం చేస్తుందని బీద ప్రజల ఆర్థిక అభివృద్ధిజీవనప్రమాణాలుమెరుగుదలజరుగుతుందని ప్రభుత్వంభావిస్తుంది,అప్పుడు పారిశ్రామిక అభివృద్ధికి కేటాయించిన భూములు ఇప్పుడు కోట్ల రూపాయలు పలుకుతూ ఉండటంతో ఇక్కడి స్థలాలు పొందిన కొంతమందిప్లాట్లుయజమానులు లక్ష్యాలను తుంగలో తొక్కి తమకు కేటాయించిన పారిశ్రామిక భూములను చట్ట వ్యతిరేక ప్రయోజనాలకు పాల్పడుతున్నారని, ఏపీఐఐసి నిబంధనలకు విరుద్ధంగా ఎస్టేట్లో అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని, బహుళ అంతస్తుల నిర్మాణానికి ఏ విధమైన అనుమతులు లేకపోయినా, సెల్లార్ నిర్మాణం పూర్తిగా నిశ్శబ్దమైన, బేకతర్ రుగా సెల్లార్నిర్మాణం సహా ఆకాశాన్ని అంటే విధంగా అంతస్తులు నిర్మించడం జరుగుతుంది, నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తు బిల్డింగులపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని, కనీసం ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు సంబంధించి, విస్తీర్ణము కన్వర్షన్ అనుమతులు కు సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినఇవ్వలేదని,అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలకు విద్యుత్‌మీటర్ కనెక్షన్లు ఇచ్చిన వాటిని తొలగించాలని సంబంధిత అధికారులకు, ఉన్నత అధికారుల నుండి ఆర్డర్స్వచ్చినఅధికారులు అవినీతికి పాల్పడుతున్నారో, అధికార ప్రలోభాలకు లోన్ అవుతున్నారో యాజమాన్యాలు పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, చర్యలు తీసుకోకపోవడం ఏ కాకుండా ఫిర్యాదు చేసిన క్షణాలలోనే ఆ సమాచారాన్ని ఏపీఐఐసీ కార్యాలయం నుండి సంబంధించిన యాజమాన్యాలకు తెలియజేస్తున్నారు,

నిన్నటి రోజున జోనల్ మేనేజర్ గారు ఆటోనగర్ విచ్చేసి అక్కడున్న సమస్య ను పరిష్కరించడం చాలా సంతోషకర విషయమని, మరి ఆటోనగర్ కి విచ్చేసినప్పుడు దారిలో ఉన్న ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో జరుగుతున్న అక్రమాలపై ఎందుకు విచ్చేసి, విచారణ చేపట్టలేదని పునీత్ ప్రశ్నించారు

పై విషయాలన్నింటినీ గమనిస్తే చర్యలు తీసుకోవలసిన అధికారులే యాజమాన్యాలకు సపోర్ట్ చేస్తూ వారు చేస్తున్న అవినీతి అక్రమాలకు పరోక్షంగా సపోర్ట్ చేస్తున్నారని, కావున ఇప్పటికైనా జోనల్ మేనేజర్ గారు స్పందించి, మదనపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ను సందర్శించి, నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకోవాలని పునీత్ కోరారు, వారు తెలిపిన సమస్యను జోనల్ మేనేజర్ గారు పూర్తిగా విని సానుకూలంగాస్పందించివారు అడిగిన సమాచారాన్ని అతి త్వరలో ఇస్తామని జోనల్ మేనేజర్ గారు తెలిపారని తెలిపారు, సమాచారాన్ని తీసుకున్న వెంటనే పై తెలిపిన సమస్యపై వెంటనే పై తెలిపిన సమస్యనిలోకాయుక్తలోఫిర్యాదుచేయడంజరుగుతుంద ని,ఈ సమస్యని సంబంధిత కమిషనర్ గారు, సంబంధిత మంత్రిగారు, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తామని పునీత్ కోరారు, ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు హరికృష్ణ, శ్రీనివాసులు, షైన్షా, జిలాని, నవీన్, శశి కుమార్, వినయ్,జగదీష్,బాలకృష్ణ, ఉదయ్, గౌతమ్, మనోజ్, సాయికిరణ్, బ్రహ్మ, నిజాం తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలల పున: ప్రారంభంపై ప్రధానోపాధ్యాయులకు పలు సలహాలు,సూచనలు చేసిన మండల విద్యాధికారి నర్సింగ్ రావు

### ముఖ్య అతిదిగా పాల్గొన్న మండల ఎంపిడివో రతన్ సింగ్





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్11)**

ఈరోజు పెద్దేముల్ మండలం ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని పెద్దేముల్ఎంపీడీవో ఆఫీసులో ఏర్పాటు చెసారు.

ఈ సమావేశంలో మండల విద్యాదికారి నర్సింగ్ రావు,ఎంపిడివో రతన్ సింగ్ మాట్లాడుతు పలు సలహాలు,సూచనలు చేసారు. ప్రధానోపాధ్యాయులకు బడిబాట గురించి సమీక్ష మరియు పాఠశాలలు 12వ తేదీన పున: ప్రారంభమవుతున్నందున పాఠశాల పరిసరాలు,తరగతి గదులు టాయిలెట్స్ మరి తాగునీటివసతి శుభ్రపరచుకోవాలని సూచించారు.

అదేవిధంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించుకుని పాఠశాలకు వచ్చిన పిల్లలందరికీ పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్‌మరియునోటు పుస్తకాలు అందించవలెనని సూచించారు.

పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటిసమస్యలు లేకుండాచూడవలెనని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ విద్యార్థులకు నాణ్యత పెంచేవిధంగావిద్యాబోధనచేయవలెనని సూచించారు. ఈమండలంలోనివివిధగ్రామాలప్రధానోపాధ్యాయులు తధితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఇందిరమ్మ ఇల్లు పట్టా పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

వలిగొండదేవిశ్రీగార్డెన్స్‌లో586 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.

- పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసామని అన్నారు..
- కొబ్బరికాయ కొట్టి ఇండ్లు మొదలుపెట్టాలని లబ్దిదారులకు తెలియజేసారు..
- గత ప్రభుత్వంలో ఏ ఒక్కరి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని అన్నారు .
- గత 10ఎండ్లుగా ప్రతిపక్షంలో గ్రామాలు తిరిగినప్పుడు చాలా మంది పేదలు ఇండ్లు లేక దుర్భరమైన స్థితిలో చూసామన్నారు, గాలి వానలకు ఇండ్లు కూలిపోతే ఇండ్ల పై కప్పులపై తాటిపత్రి కప్పుకొని జీవించేవారన్నారు..





- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద వారి కష్టాలు తెలుసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు.
- అదేవిదంగా తెల్ల రేషన్ కార్డు దారులకు దొడ్డు బియ్యంకి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు..
- నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని ప్రజాప్రభుత్వం లో కొత్త రేషన్ కార్డు ఇస్తున్నామని అన్నారు.

-టీఆరెస్ ప్రభుత్వంది కుటుంబ పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వంది ప్రజా పాలన అని అన్నారు..

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని, సాగునీరు కాల్వలకు నిధులు తీసుకొచ్చామని పనులు పూర్థి చేసి రైతులకు నీరు అందిస్తామని అన్నారు, భువనగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

# రైతులు బ్యాంక్ సేవలను ఉపయోగించుకోవాలి
## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జైపూర్ బ్రాంచ్ మేనేజర్ అమిత్ కుమార్

**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 11:**

జైపూర్ మండలంలోని దుబ్బ పల్లి గ్రామంలో మంగళవారం జైపూర్ మండల కేంద్రంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జైపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రైతులకు రైతు రుణాల పైన వివిధ రకాలైన బ్యాంకు సేవల గురించి బ్రాంచ్ మేనేజర్ అమిత్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

రైతులందరూ పంట రుణాలు సకాలంలో తీసుకొని సకాలంలో చెల్లించినట్లయితే ప్రభుత్వమిచ్చే రాయితీని పొందా వచ్చని తెలియజేశారు ప్రతి వ్యక్తి బ్యాంకులో సేవింగ్ అకౌంట్ తీసుకోవాలని అన్నారు మహిళా సంఘాలను బలోపేతం చేయడంలో ఎస్బిఐ సేవలు మరువలేనివని సంఘాలకు ప్రభుత్వాలు లక్షల రూపాయల్లో బ్యాంకుల ద్వారా రుణాలు అందియడం జరుగుతుందని అన్నారు మహిళా సంఘాలు పొదుపులు అప్పులు సమయానికి





చెందించినట్లయితే వారికి ప్రభుత్వం నుండి కొంత మేరకు రాయితీ వస్తుందని తెలియజేశారు రైతులు యువతకు ముద్ర లోన్స్ మేకల గొర్రెల పెంపకానికి అనేక రకాలైన షాపుల నిర్వహణకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఇటువంటి రుణాలను అందుకొని యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.రైతులకుఎటువంటిరుణసదుపాయాలు కావాలన్నా నేరుగా బ్యాంకులో సంప్రదించాలని మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.

ప్రజలందరూ సైబర్ క్రైమ్ పైన అవగాహన పొందాలని బ్యాంకు పేర్లు చెప్పి ఆధార్ ఫోన్ అకౌంట్ నెంబర్స్ అడిగితే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వరాదని కోరారు జైపూర్ బ్రాంచ్ నందు గత 30 సంవత్సరాల నుండి వ్యక్తిగత పొదుపు నిర్వహణ రుణాల చెల్లింపులో సక్రమమైన వ్యక్తులను గుర్తించి బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేయించారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ జైపూర్ బ్రాంచ్ స్టాఫ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ డీజీఎం పర్సనల్ గా డి. కిరణ్ బాబు బాధ్యతల స్వీకరణ

**జనసముద్రం న్యూస్ జైపూర్ జూన్ 11:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ డీజిఎం (పర్సనల్) గా మంగళవారం రోజున డి. కిరణ్ బాబు బాధ్యతలు స్వీకరించారు. సింగరేణి సంస్థ అంతర్గత బదిలీలలో రామగుండం ఏరియా-1 నుండి జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు బదిలీ కావడం జరిగింది. అనంతరం జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. చెన్నకేశవుల చిరంజీవి జనరల్ మేనేజర్ (ఈ &ఎం) కే శ్రీనివాసులు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు అనంతరం జైపూర్ సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీజీఎం (పర్సనల్) డి. కిరణ్






బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి సాధారంగా ఆహ్వానించారు అనంతరం పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులను పరిచయం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, సీనియర్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ సూపరిండెంట్ చుక్కల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు శశిధర్, శ్రీనిధి ఉన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మీ ,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య







**జనసముద్రం న్యూస్ యాదద్రి భువనగిరి జిల్లా :**

యాదద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలో కళ్యాణ లక్ష్మీ, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పంపిణీ చేసారు.

గుండాల మండలంలో 199 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను,,390 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను బీర్ల అయిలయ్య గారు పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండడం కనీస బాధ్యత.
## పాఠశాలలలో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలి:-డిఇఓ యాదయ్య

**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:జూన్ 11:**

ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండడం కనీస బాధ్యతని, మండలంలోని అన్ని పాఠశాలలలో పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు వ్యాధులు ప్రబలకుండా చూడాలని మంచిర్యాల డీఈవో యాదయ్య అన్నారు. మండల స్థాయి స్కావెంజర్ల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పారిశు ధ్యం పై అవగాహన కల్పించవలసిన బాధ్యత స్కావెంజర్లపై ఉంటుందని మరియు వర్షాకాలంలో వచ్చే అంటూ వ్యాధులను నివారించే విధానాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. నూటికి 90% వ్యాధులు అపరిశుభ్రత వల్లనే వస్తాయని కావున అవి సంక్రమించకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే





రాష్ట్రం దాంతోపాటు దేశం ఆరోగ్యంగా ఉంటుందని కావున ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండడం కనీస బాధ్యత అన్నారు. మండల రిసోర్స్ పర్సన్ కొన్జర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తరగతి గదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి దానితో పాటు చెట్లు మొక్కలు దోమలకు ఆలవాలం కాకుండా చూసుకోవాలని మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమంలో ఎంఈఓ శైలజ సెక్టోరల్ ఆఫీసర్ చౌదరి మరియు స్కావెంజర్లు పాల్గొన్నారు

# అనంతరంలో సొంత ఇంటి కల ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు పథకం పట్టా పంపిణీ చేసిన ఫకీర్ కొండల్ రెడ్డి





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి మండలంలోని అనంతారం గ్రామానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పక్కీరు కొండల్ రెడ్డి మాజీ ఎంపీపీ ఎర్ర.కళ్ళమ్మ శ్రీరాములు, మాజీ ఉప సర్పంచ్ విఠల్ వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జహంగీర్, నరసింహ, పద్మ, పాండు, ఎర్ర మహేష్,చిన్న అంజయ్య, ప్రదీప్ ,పంచాయతీ సెక్రటరీ నర్సింగరావు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.11) జనసముద్రం న్యూస్:**

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు.ఘట్కేసర్ లోని బ్రూక్ బాండ్ కాలనీలో గుంటా రమేష్ తండ్రి యాదగిరి వయస్సు:39 సంవత్సరాలు,వృత్తి:సెక్యూరిటీ గార్డ్ లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్ బోడుప్పల్లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.సోమవారం రోజున రాత్రి 9. గంటల సమయంలో రమేష్ తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసికొనట్లు గుర్తించిన కుటుంబసభ్యులు చుట్టుప్రక్క వారి సహాయంతో డోర్ పగలగొట్టి తెరిచి,క్రిందకు దింపి గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడి డాక్టర్స్ రమేష్ చనిపోయినట్లు ధ్రువీకరించారు.ఇతని మరణానికి ఆర్థిక సమస్యలే కారణమని తెలుస్తుంది.మృతుడి అన్న గుంట ప్రవీణ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయునైనది.

# వంటలను పరిశుభ్రమైన వాతావరణంలోనే వండాలి



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 11**

ప్రతి పాఠశాలలో వంటగదిని శుభ్రం చేసుకుని పరిశుభ్రమైన వాతావరణంలో వంటలు వండాలని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గుండ రాజన్న అన్నారు. మంగళవారం ఉదయం జన్నారం మండలంలోని జడ్పిహెచ్ఎస్ కిష్టాపూర్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులచే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో రుచికరమైన భోజనాన్ని వండాలని, సంతులిత ఆహారం పిల్లలకు అందించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించినట్లయితే విద్యార్థుల హాజరు శాతం పెరుగుతుందని అన్నారు. అనంతరం కిష్టాపూర్ కాంప్లెక్స్ పరిధి లోని ప్రతి పాఠశాలకు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు గుండ రాజన్న ఆధ్వర్యంలో గోడ గడియారంను అందజేసి దాని ప్రకారం ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సెక్రటరీ పిట్టల రాజారావు, రిసోర్స్ పర్సన్ బాణావత్ ప్రకాష్ మరియు పొల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్11)**



ఈరోజు పెద్దేముల్ మండల కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధ్వర్యంలో ఉచిత సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమములో భాగంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బుచ్చిబాబు ఆద్వర్యంలో రోగులకు ఉచితంగా బిపి,షుగర్,హెపటైటిస్,హెచ్ఐవి తధితర వైద్య పరీక్షలు చేస్తున్నామని తెలియజేసారు.రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధ్యులకి తగిన మందులను అందజేసారు.మరియు టిబి వ్యాదికి సంబందించి బిసిజి టికా ను 18 సంవత్సరములు నిండిన వ్యక్తులకు వివిధ కేటగిరిలలో జిల్లాలోని అన్నీ ఆసుపత్రిలలో అందుబాటులో ఉన్నాయని తేలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ శ్వేత,ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ ప్రమోద్,ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్,ఏఎన్ఎం శిరీష,ఆశ వర్కర్లు అనుష,మల్లమ్మ,పుష్పమ్మ తధితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్.



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూన్11)**

నేడు హైదరాబాద్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా మరోక్కసారి నియమించినందుకు వారిని సన్మానించి, పుష్పగుచ్చాన్ని అందించి కృతజ్ఞతలు తెలియజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర టియుఎఫ్ఐడిసి చైర్మన్ రంగారెడ్డి,జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి,టిపిసిసి మరో ప్రధాన కార్యదర్శి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నా దృష్టిలో అంధులు అంటే దైవంతో సమానం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూన్ 11)**



నా దృష్టిలో అంధులు అంటే దైవంతో సమానం వారికి సేవ చేయడం నా బాధ్యత అని తాండూరు ఎమ్మెల్యే బయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. వారి మొహంలో చిరునవ్వు చూడటమే నా లక్ష్యం. అందుకే,వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. వారి ఆశలకు,ఆశయాలకు అన్ని విధాలా అండగా ఉంటానని వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నేను ఎప్పుడూ ముందుంటానని అన్నారు.



# ప్రో.జయశంకర్ బడిబాట

**జనసముద్రం న్యూస్ జూన్ 11.**

గంగారం మండలం లోని మడగూడ హై స్కూల్ ఉపాధ్యాయులుఈరోజుప్రో.జయశంకర్‌బడిబాట కార్యక్రమంలో లో భాగంగా విద్యార్థులను పాఠశాలలో చేర్పించటకు పందెం.కొడిశాలనుట్ట.మి ర్యలపెంట లక్ష్మీపురం టేకులపల్లి కోయగూడెం కంబాలపల్లి బయ్యారంకొత్తగూడెం గ్రామాల్లో పిల్లల ఇండ్ల వద్దకు వెల్లి ప్రభుత్యం పాఠశాలలో కల్పించే వసతుల గూర్చి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రథమ స్థానం ఉంటుందని ఇంక అన్ని రకాల ఉచిత విద్య కు చెందిన విషయాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించి 5వ.6వ.7వ.8వ.తరగతి పిల్లలను నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దనసరి రాంమూర్తి. పిడి నాగేశ్వర్ రావు.ఉపాధ్యాయులు జెజ్జరీ లక్ష్మి నర్సు. మొలకం లక్ష్మి నర్సు చుంచు రంజిత్.రవి.తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పిసిసి పార్టీ పదవుల్లో కార్యవర్గ విస్తరణలో

## బండి రమేష్ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు

**జనసముద్రం న్యూస్,కూకట్పల్లి ప్రతినిధి ,జూన్ 11:**

కూకట్పల్లి కీ సముచితస్థానం లభించింది. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని పార్టీ ఉపాధ్యక్షుడిగా అధిష్టానం నియమించింది. ఈ మేరకు సోమవారం పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ కేసి వేణుగోపాల్ నుండి ఉత్తర్వులు విలువడ్డాయి. దీంతో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల్లో ఉత్సాహం వెల్లువెత్తింది.

మూసాపేట్‌లోని పార్టీ కార్యాలయంలో నాయకులు రమేష్ నికలిసిపుష్ప గుచ్చాలు, బొకేలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. 10 సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి నగరంలో ఒక్క ఎమ్మెల్యే లేకుండా పోయారు.దీంతో పార్టీ తరఫున పోటీ చేసిన వారిని ఇన్చార్జిలుగా అధిష్టానం నియమించింది .దీంతో నియోజకవర్గాల్లో పార్టీకి కొంతమేర జోష్ వచ్చింది. కూకట్పల్లి నుండి పోటీ చేసిన రమేష్ ని నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులయ్యారు. నాటినుండి నిత్యం పార్టీకి ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్య ఏదైనా ఎంత



పెద్దదైనా పరిష్కరించేందుకు శక్తిమేర కృషి చేసారు. దీంతో ఆరు నెలల వ్యవధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క కూకట్పల్లి నియోజకవర్గం నుంచే 20వేల ఓట్లు అధికంగా సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా రమేష్ పార్టీని అంటిపెట్టుకొని ఉన్న విధానం కార్యకర్తలు లకు అందుబాటులో ఉన్న తీరు సమస్యల పరిష్కారం కోసం ఆయన చూపే చొరవ నిజాయితీ, పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధానం అధిష్టానం దృష్టిలో పడింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో రమేష్ ని మాత్రమే పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమించేలా చేసింది. దివంగత కాంగ్రెస్ నేత మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి మరణంతో ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో సరైన నాయకత్వంలేకపార్టీ శ్రేణులు పూర్తిగా డీలాపడ్డాయి. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకుల పై లెక్కకు మిక్కిలి కేసులు పెట్టి వేధించి పార్టీని పూర్తిగా బలహీనపరిచింది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పోరాటంతో మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో అధికారంలోకి రావడం మళ్లీ పార్టీ పునర్జీవం పొందినట్లయింది. నాటి పిసిసి అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రమేష్ ని కూకట్పల్లి నియోజకవర్గంలో పోటీలో దించారు. సీఎం నమ్మకాన్ని వమ్ము చేయకుండా రమేష్ ముందుండి పార్టీని నడిపిస్తున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ పిజెఆర్ ను మరిపించేలా రమేష్ ప్రజల కోసం కార్యకర్తల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.

రమేష్‌మరిన్నిఉన్నతపదవులుపొందాలని అధిష్టానం తోపాటునాయకులుకార్యకర్తలుకోరుకుంటున్నారు.

# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

**జనసముద్రం న్యూస్,జూన్ 11:**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముదిగొండ రోడ్డు వద్ద పెద్దగట్టు 10మందిలబ్ధిదారులకు13లక్షల రూపాయలు,అంబా భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న 32 లక్షల రూపాయల విలువ గల నష్టపరిహార చెక్కులను 30మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ .అనంతరం నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న వారి పునరావాసం కొరకు చింతపల్లి గ్రామం వద్ద నిర్మించ తలపెట్టిన ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం సేకరించిన భూములకు ఆయా రైతులకు ప్రభుత్వం నుంచి 84లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను 09 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....

భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు.

- ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వారి జీవనోన్నతికి అవసరమైన సహాయ సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెద్దగట్టు, అంబా భవాని,నక్కలగండి ప్రాజెక్టు వంటి అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి ప్రగతి దిశగా ముందడుగు వేయిస్తాయని,ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధితో పాటు నష్టపోకుండా చూసుకోవడం





ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు.

-భూమి కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కొత్త జీవనశైలిని ఏర్పరచుకునే అవకాశం కల్పించడం,సమగ్ర పునరావాస పథకాలు అందించడం జరుగుతుందన్నారు.

- ఈ ప్యాకేజ్ ద్వారా భూ నిర్వాసితుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కీలక కార్యక్రమం న్యాయబద్ధతతో కూడిన అభివృద్ధి పునాది వేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు..

- భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో కీలక భూమిక పోషిస్తుందని, నిధుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ పథకం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయపడతామని హామీ ఇచ్చారు.

- నక్కలగండి ప్రాజెక్టు రిజర్వాయర్ ముంపు నిర్వాసితులు అధైర్యపడవద్దని ప్రభుత్వం పరిహారం అందిస్తుందని అన్నారు.

- భూములు కోల్పోయి నష్టపరిహారం రాని రైతులకు, భూనిర్వాసితులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం,పునరావాసం కల్పిస్తుందని అన్నారు.

- అనంతరం నియోజక వర్గంలో నిర్మాణ దశలో ఉన్న వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిపై వివిధ దశల్లో ఉన్న భూ సేకరణ పనుల పూర్తికి ఫారెస్ట్ అనుమతులు తదితర అంశాలపై నేడు ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్ మరియు ఫారెస్ట్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈకార్యక్రమంలోఇరిగేషన్‌శాఖ SC భద్రు,EEనెహ్రూ నాయక్, రాములు నాయక్, యాదన్ కుమార్, సత్యనారాయణ ,SDC యూనిట్ -1 నీల,DFO రాజశేఖర్,RDOరమణారెడ్డి,FDOసంగీత,DE లు,AE లు,ఫారెస్ట్ అధికారులు , ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో 25 గొర్రెలు మృత్యువాత



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జూన్.11)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మర్రిపల్లిగూడ గ్రామానికి చెందిన మేకల ఐలయ్య గొర్రెల మందపై మంగళవారం తెల్లవారుజామున వీధి కుక్కలు దాడి చేశాయని బాధితుడు ఐలయ్య వాపోయారు.25 గొర్రెలను శునకాలు పీక్కుతున్నాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.దాదాపు మూడు లక్షల రూపాయల వరకు నష్టం జరిగిందని,జీవనోపాధి కోల్పోయానని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజలకు సొంతింటి కల సహకారం



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

వడాయి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల తో సొంత ఇంటీ కలసహకారం తెలంగాణ రాష్ట్రం లో, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని అది కాంగ్రెస్ సాధ్యమవుతుందని తెలియజేయుటకు గర్విస్తున్నాం మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరలోనే రెండో విడత కార్యక్రమం లో పంపిణీ చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో భువనగిరి మండల్ ప్రధాన కార్యదర్శి కోట మహేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి సుమన్ యాదవ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీల పోశెట్టి గౌడ్ బబ్బురి పోశెట్టి గౌడ్ కోట గంగయ్య రసాల రాజు యాదవ్ శెట్టి గోపాల్ యాదవ్ కోట లావణ్య గ్రామ సెక్రెటరీ ఆమని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నూతనంగా గోశాల ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**జనసముద్రం న్యూస్,కూకట్పల్లి ప్రతినిధి,జూన్ 11**

కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని అయ్యప్ప స్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నూతనంగా నిర్మించిన గోశాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గోవు మన సంప్రదాయానికి, ఆధ్యాత్మికతకు, వ్యవసాయానికి ప్రాణాధారం. ఇటువంటి గోశాలలు సమాజానికి పెద్ద వరంగా నిలుస్తాయి. పౌరులందరూ గోవును సంరక్షించే దిశగా ముందుకు రావాలి "గోశాలలు మన పాఠశాలలవలె, మానవతా విలువలను పెంపొందించే కేంద్రాలుగా నిలుస్తాయి. గోవు సంరక్షణ మన ధర్మం, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో కూడా జరుగాలి" అని వారు తెలియజేశారు.

గోపూజ, గోవుల అర్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించి, గోశాల నిర్వాహకులను రాజేశ్వరరావు అభినందించి గోవులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా వాటిని సంరక్షించాలన్నారు.

# పటేల్ కుంట చెరువును పరిశీలించిన కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.11)జనసముద్రం న్యూస్:**

నాచారం పటేల్ కుంట చెరువులో సుమారు సంవత్సర కాలంగా విపరీతంగా గుర్రపు డెక్క పెరిగిపోవడం వల్ల చెరువు చుట్టుపక్కల ప్రజలు తీవ్రమైన దోమల సమస్యతో ప్రజలనేక అవస్థలు పడుతున్నారు.

అనారోగ్యం పాలవుతున్నారు గుర్రపు డెక్క తీసేందుకు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా ఫలితం లేకుండా పోయింది దీనికి కారణం గుర్రపు డెక్క తీసేందుకు ఈ చెరువులో యఫ్.టి.సి మెషిన్ పనిచేయకపోవడం.కార్మికులే చెరువులో దిగి గుర్రపు డెక్కను ఇదివరకు తొలగించేవారు.కానీ గత కొద్ది నెలల క్రితం జిహెచ్ఎంసి లోని ఒక చెరువులో గుర్రపు డెక్క తొలగిస్తున్న కార్మికులు అకస్మాత్తుగా చెరువు లోపల మునిగిపోవడం జరిగింది.అప్పటినుండి చెరువు లోపలికి ఎవరు దిగొద్దు అని కమిషనర్ ఆదేశాలు ఉండడంతో ఎటు ఏం చేయలేని పరిస్థితిలో అధికారులు అలాగే ఎంటమాలజీ సిబ్బంది వీలైనంత మేర చెరువు చుట్టూ ఉన్నగుర్రపుడెక్కడుమాత్రమేతొలగించడంజరుగుతుంది. ఈ సమస్య పరిష్కారానికి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహతో చెరువులో నీళ్లు పెరిగేలా చూసేందుకు చెరువులోని నీళ్లు వెళ్లే బ్రిడ్జి వద్ద ఆనకట్ట ఏర్పాటు చేయమని సూచించడం జరిగింది. ఒకసారి చెరువులో నీళ్లు పెరిగిన తర్వాత ఎఫ్ టి సి



యంత్రం ద్వారా చెరువులోని గుర్రపు డెక్క పూర్తిగా తొలగిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.ఇదే కాకుండా పటేల్ కుంట చెరువులోనికి వస్తున్న మురుగునీరుని చెరువు లోనికి వెళ్లకుండా చెరువు పక్క నుండి కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో సివరేజ్ డైవర్షన్ పైపులైను ఏర్పాటు చేయించడం జరిగింది.ఈ పనులు కొంత మిగిలి ఉండడం వల్ల ఇవన్నీ ఇబ్బందులు వస్తున్నాయని ఆ మిగిలిన పనులు పూర్తి చేయించి చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తానని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.ఒకసారి ఈ పని పూర్తయిన తర్వాత చెరువులో నీరు బయటికి వెళ్లి చెరువు పూర్తిగా ఎండిపోతుంది.అప్పుడు చెరువులో ఉన్నటువంటి గుర్రపు డెక్క అలాగే పూడిక కూడా తొలగించి పటేల్ కుంట చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ తెలియజేయడమైనది.

# ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ




**జనసముద్రం న్యూస్ జూన్ 11గంగారం:**

గంగారం మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు 2025.2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ పాఠ్య పుస్తకాలను మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు గంగారం మండల విద్యాశాఖ అధికారి ఎ.రమాదేవి చూచనల తో ఈ రోజు గంగారం లో గల మండల విద్యా వనరుల అభివృద్ధి కేంద్రం లో సిఆర్పిలు గిరిబాబు రవీందర్.లు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు2హైస్కూల్‌లు31ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్య పుస్తకాలు 1నుండి 5వరకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి లు గిరిబాబు రవీందర్ ప్రధానోపాధ్యాయులు కల్తీ ఆనందరావుముడిగేరాంచందర్‌చాట్లనాగేశ్వర్‌రావు బి.శ్రీనివాస్.వెజెందర్ శ్రీనివాస్.రఘు.లక్ష్మి.సిహెచ్.శ్రీనివాస్.మహేందర్.లక్ష్మయ్య.చంద్రకళ. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి



**జనసముద్రం న్యూస్ జూన్ 11**
**చిన్న శంకరంపేట మండలం**
**మెదక్ జిల్లా:**

చిన్న శంకరంపేట మండలం శెరిపల్లి గ్రామానికి చెందిన సింగం మల్లేశం వయస్సు (49) మిర్జాపల్లి శివారులో తన స్వంత పొలం వద్ద టేకు చెట్లు కొట్టడానికి వెల్లి ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడి మృతి చెందాడు. భార్య సింగం లక్ష్మి నర్సవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకరంపేట ఎస్ఐ నారాయణ తెలిపారు.

# దంతూర్,గోస్కొండ గ్రామాలలో రెవిన్యూ సదస్సుల నిర్వహణ




**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూన్.11)జనసముద్రం న్యూస్ :**

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దంతూర్,గోస్కొండ గ్రామాలలో మంగళవారం రోజున రెవెన్యూ సదస్సులు నిర్వహించారు.

దంతూర్‌సదస్సులో తాహాశీల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని భూ సమస్యదారుల నుండి 7 ఆర్జీలను స్వీకరించారు .ఇదిలా ఉండగా గోస్కొండలో నిర్వహింపబడిన సదస్సులో నాయబ్ తహసిల్దార్ నాగేశ్వర్ రావు పాల్గొని 3 ఆర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్ ఐ వెంకట్ రెడ్డి,ఏ ఆర్ ఐ సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మాధవి శ్రీశైలం,కాంగ్రెస్‌గ్రామశాఖఅధ్యక్షుడుగోరుగంటిరవీందర్,మాకోల్ శ్రీనివాస్, ఎస్.లింగస్వామి తదితరులు పాల్గొన్నా రు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు రఘుబాబు అవగహన సదస్సు





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

భువనగిరి పట్టణములోని 24వ వార్డు శివ మఠం వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యుడు సీనియర్ కమిటి నాయకుడు చల్ల గురుగుల రఘుబాబు అధ్యక్షత వహించినారు. ఆయన కార్యక్రమము ఉద్దేశించి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి పేద వారికి ఇండ్లు లేక, ప్రభుత్వం నుండి ఎలాంటి ఆధారం లేక బీద వారు ఎలాంటి ఇంటి నిర్మాణాలను చేపట్టలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీద వారికి నీడను ఇవ్వాలనే ఉద్దేశముతో ఇందిరమ్మ ఇండ్ల పథకం తెచ్చి 5 లక్షల రూపాయలు ఒక్కొక్క ఇంటికి లబ్దిదారుకు 5 లక్షలు మంజూరు అయ్యేటట్లు చేసింది. అందులో భాగంగా భువనగిరి ఎం.ఎల్.ఎ శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో 24వ వార్డులో 34 ఇండ్లు మంజూరు అయినాయి. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియచేసినారు. ఈ యొక్క సభలో హౌజింగ్ ఎ.ఇ రవీందర్ రెడ్డి లబ్దిదారులకు అవగాహన కల్పించినారు. ఈ యొక్క కార్యక్రమములో ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు గంగరాజు సూర్యప్రకాష్, కమ్మ మల్లీశ్వరి వెంకట్, మహ్మద్ మసూద్, వార్డు ఆఫీసర్ రాధిక మేడం, ఆర్.పి. సిద్ధేశ్వరి మరియు వార్డు నాయకులు దొప్ప కుమార్, కమ్మ రమేష్, రత్నాపురం రాజు, రంకె భారతమ్మ, మైలారం క్రిష్ణవేణి, సిద్ధంకి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం



**జనసముద్రం న్యూస్,జూన్.11,పి శ్రీనివాస్.**

రైతుల భూ సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. ఆమనగల్ పట్టణంలోని రైతు వేదిక భవనంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో కాంగ్రెస్ నాయకులతో కలిసి గుర్రం కేశవులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైతుల సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను తహసిల్దార్ లలితకు అందజేశారు. అనంతరం గుర్రం కేశవులు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని ఆయన చెప్పారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనుంజయ. మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మహా వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవం

## ఎల్లమ్మకు బోనాలను సమర్పించిన మహిళలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ,జూన్.11జనసముద్రం న్యూస్ :**

భూదాన్‌పోచంపల్లిమండలపరిధిలోనిఇంద్రి యాల గ్రామపంచాయతీ పరిధిలోని మొర్రికుంట తండాలో మంగళవారం రోజున రేణుక ఎల్లమ్మకళ్యాణ మహోత్సవం జరి గింది.

అమ్మవారి కళ్యాణానంతరం మహిళలు ఎల్లమ్మ తల్లికి భక్తి ,శ్రద్ధలతో బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కే.భూ పాల్ రెడ్డి,ధర్మారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఎస్.రవీందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,యువజన విభాగం మండల శాఖ అధ్యక్షుడు కె.శ్రీకాంత్ హాజరయ్యారు.వీరి తోపాటు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ,భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాధవ రెడ్డి,పార్టీ గ్రామ శాఖ అధ్య క్షుడు పెద్దిరెడ్డి యాదగిరి,ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram